శ్రీ బాల గాయత్రీ బ్రాహ్మణ వధూవరుల సమాచార కేంద్రము, విజయవాడ.
అధ్యక్షులు: యమ్. ఎన్. వి. సూర్యనారాయణ మూర్తి,
23-36/1-16, అరుణ్ప్రసాద్స్, GF-1 మెయిన్రోడ్, శ్రీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ.
ప్రతీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు వధూవరుల సమాచారము కొరకు సంప్రదించగలరు.
98490 15042

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

మీకు ఆస్తి ఉంది
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై మమ్మల్ని
సంప్రదించండి
6303988189

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 235 విశాఖపట్నం, 6 జూలై 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

విద్యాకానుక విడుదల చేసిన ముఖ్యమంత్రి

ఏపీలో వరుసగా మూడో ఏడాది జగనన్న విద్యాకానుకను సీఎం వైఎస్ జగన్ విడుదల చేశారు. బడులు తెరిచిన తొలిరోజు నుండే విద్యార్థులకు జగనన్న విద్యా కానుక ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా ఆదోనిలో సీఎం ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుంచి 10 వతరగతి వరకు చదువుతున్న 47,40,421 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ.931.02 కోట్లు ఖర్చుతో విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని జగన్ ప్రారంభించారు.

విద్యాకానుక విడుదలలో జగన్ దేవుడి దయతో ఈరోజు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని, రూ.931 కోట్లతో ప్రభుత్వ బడులలో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న దాదాపు 47 లక్షల మంది పిల్లలకు మంచి చేయబోతున్న రోజని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఈ రోజు ఇంత మంచి కార్యక్రమం జరుగుతుంది. ఇందులో చిక్కటి చిరునవ్వుతో పాలుపంచుకుంటున్న ప్రతి అక్కా, చెల్లెమ్మలకు, అవ్వా, తాతలకు, ప్రతిసోదరుడికీ, స్నేహితుడికీ ముఖ్యంగా ప్రతి చిట్టి తల్లికి, చిట్టి బాబుకు ముందుగా పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు అంటూ జగన్ ఉపన్యాసం ప్రారంభించారు.

వరుసగా మూడో ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుండగానే పిల్లలు బడిలో అడుగుపెడుతున్నప్పుడే.. ఆ విద్యాకానుక పిల్లల చేతిలో పెడుతున్నామని జగన్ తెలిపారు. ప్రభుత్వ బడులు అస్సింటితో పాటు ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుంచి 10 వ తరగతి చదువుతున్న పిల్లలందరికీ కూడా ప్రభుత్వం ఉచితంగా జగనన్న విద్యా కానుక కిట్‌ను అందిస్తుందన్నారు. బడికి వెళ్తున్న పిల్లలకు వారి ఇంటినుంచి బడికి వెళ్లడానికి, బడులలో బాగా చదువుకునేందుకు కావాల్సిన వస్తువులన్నింటినీ కూడా విద్యాకానుక ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.

చదువులలో పేదరికానికి చెక్ గత మూడు సంవత్సరాలుగా ప్రతి అడుగులోనూ పేదరికం నుంచి బయట పడాలంటే ప్రతి ఇంటిలోనూ చదువులు ఉండాలని, అవి కూడా మామూలు చదువులు కాకుండా మెరుగైన ఇంగ్లిషు మీడియం చదువులు ఉండాలని, అప్పుడే ఆ పిల్లలు బాగా చదివి, పోటీ ప్రపంచంలో నిలబడగలుగుతారని సీఎం జగన్ తెలిపారు. దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడైనా బ్రతికే పరిస్థితి వస్తుందన్నారు. అప్పుడే పేదరికం పోతుందనే గొప్ప ఆశయంతో మూడు సంవత్సరాలుగా అడుగులు ముందుకువేస్తూ వచ్చామన్నారు. రేపటి తరం పేదరికం పోవాలనే....ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా కూడా వెనుకబడిన పేదలందరికీ కూడా సవరణాల ద్వారా ఒకవైపు మంచి చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు.. మరో వైపున పిల్లలకు అందే రేపటి తరం గురించి కూడా ఆలోచన చేశామన్నారు.. వారిని జాగ్రత్తగా పైకి తీసుకువస్తేనే రేపటి తరం పేదరికం నుంచి బయట పడుతుందన్న సంకల్పంతో.. పిల్లలకు చదవుకునేందుకు కావాల్సిన వాతావరణాన్ని కల్పిస్తున్నాం. నాణ్యమైన చదువులు అందించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా ఆ పిల్లలు తమ తలరాతలు మార్చుకునే పరిస్థితి రావాలని అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.

స్కూళ్లలో మార్పుల ఉద్యమం అందులో భాగంగానే తమ పిల్లలను బడికి పంపిన తల్లులకు క్రమం తప్పకుండా గత మూడేళ్లుగా వరుసగా జగనన్న అమ్మఒడి పథకాన్ని అమలు చేశామని జగన్ తెలిపారు. ఈ మూడేళ్ల కాలంలోనే ఒక ఉద్యమంగా ప్రభుత్వ స్కూళ్లలో రూపురేఖలు మారుస్తూ... మనబడి నాడు-నేడు ద్వారా చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా మన బడుల రూపురేఖలు మార్పు జరుగుతోందన్నారు. బడికి వెళ్తున్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం గురించి గతంలో ఎప్పుడూ ఏ పాలకులూ ఆలోచన చేయలేదని, వాటి పరిస్థితిని కూడా మారుస్తూ.. జగనన్న గోరుముద్ద

(మిగతా 2లో)

అమర్ నాథ్ యాత్రకు తాత్కాలిక అవరోధం

కరోనా కారణంగా రెండున్నరేళ్ల తర్వాత ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్రకు తాత్కాలికంగా నిలిచిపోయింది. హిమాలయ ప్రాంతంలో నెలకొన్న ప్రతికూల వాతావరణం కారణంగా యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పహల్గామ్ నుంచి వెళ్తున్న దాదాపు 3వేల మందిని నున్వాన్ బేస్ క్యాంపు వద్దే ఆపివేశామని వెల్లడించారు.

ఇదే మార్గంలో వచ్చే మరో 4వేల మంది యాత్రికులు ఉంచినట్లు పేర్కొన్నారు. జమ్మూ నుంచి బాల్తాల్ మార్గంలో ఉన్న దాదాపు 2వేల మందిని మాత్రం మంచులింగ దర్శనానికి అనుమతించినట్లు అధికారులు తెలిపారు.

అమర్ నాథ్ శ్రీనగర్ నుంచి 141 కిమీ దూరంలో సముద్రమట్టానికి 3,888 మీ (12,756 అడుగులు) ఎత్తులో ఉంది. అక్కడికి వెళ్లడానికి పహల్గామ్‌తోపాటు బాల్తాల్ పట్టణాల మీదుగా రెండు మార్గాలు ఉన్నాయి. 2018లో 2.85 లక్షల మంది యాత్రికులు అమర్ నాథుడిని దర్శించుకున్నారు. ఆ తర్వాత కరోనా కారణంగా యాత్ర చేపట్టలేదు. 2022 ఇప్పటికే చాలా మంది భక్తులు అమర్ నాథుడిని దర్శించుకున్నారు. ఇప్పటివరకు 72వేల మంది మంచులింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు.

తాజాగా 6వేల మందితో కూడిన ఆరో బ్యాచ్ 239 వాహనాల కాన్వాయ్‌తో సీఆర్‌పీఎఫ్ భద్రత నడుమ బయలుదేరినట్లు అధికారులు పేర్కొన్నారు. పహల్గామ్ నుంచి గతవారం బయలుదేరిన బ్యాచ్‌లు ఇప్పటికే దర్శనం చేసుకున్నాయని.. ప్రస్తుతం అక్కడ వాతావరణం

(మిగతా 2లో)

12వ వార్డులో రహదారులకు శంకుస్థాపన

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12వ వార్డులో న్యూ శాంతినగర్ కొండవాలు ప్రాంతం నందు వర్షం కారణంగా పాడైపోయిన రోడ్డుకు కొత్త రహదారి కోసం శంకుస్థాపన కార్యక్రమం 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహా విశాఖ నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు పాల్గొని శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ మాట్లాడుతూ కొండవాలు ప్రాంత ప్రజలు తాగునీటికి వీధి దీపాలకు రోడ్లకు ఎలాంటి ఇబ్బంది పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తిమందారెడ్డి, జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ చొక్కర శేఖర్, వంశీ యువసేన అధ్యక్షులు ధూళి రఘు, వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి నాయకులు సుజాత, రాజులమ్మ, రొంగలి శ్రీను హుస్సేన్, కృష్ణా రావు, వరహాలు ఏ.ఈ అప్పాజి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోమవారం తిరుమల హుండీ ఆదాయం 6.18 కోట్లు

ఏదైనా ఒక క్షేత్రానికి వెళ్లి పద్దాం అనుకునేవారికి ముందుగా గుర్తుకు వచ్చేది 'తిరుమల'నే. శ్రీనివాసుడుగా వైకుంఠం నుంచి స్వామివారు దిగినచ్చిన క్షేత్రం ఇది.ఈ ప్రాంతమంతా వైకుంఠం నుంచి తరలివచ్చిందే అనేది ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్న మాట. గిరి .. శిఖర .. శిలాతోరణాల సన్నిధిలో స్వామి వారు ఇక్కడ ఆ అవిర్భవించారు. ఇక్కడ ఎన్నో పుణ్య తీర్థాలు దర్శనమిస్తాయి. ప్రతి తీర్థం వెనుక ఒక ప్రత్యేకత .. విశిష్టత కనిపిస్తాయి. ఇంద్రాది దేవతలు స్వామివారిని సేవిస్తూ ఉంటూరనేది పురాణాలు చెబుతున్న మాట. సాలిగ్రామ మాయమైన ఈ కొండపై అడుగు పెట్టడంతోనే కష్టాలన్నీ కొవ్వొత్తిలా కరిగిపోతాయనేది మహర్షుల మాట.

కొండపై స్వామివారు .. కొండక్రింద అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తూ ఉంటారు. ఆ స్వామి దర్శనం చేసుకోవడానికి గాను భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తిరుమల చేరుకుంటూ ఉంటారు. తిరుమల శ్రీనివాసుడికి ఆపద మొక్కులవడిన పేరు.

అపదలో ఉన్నప్పుడు మొక్కుకుంటే గట్టెక్కిస్తాడు .. ఆ తరువాత ఆ విషయాన్ని మరిచిపోతే వడ్డీతో సహా వసూలు చేస్తాడు. అందువలన ఆయనను వడ్డీలుసులవాడు అని కూడా పిలుచుకుంటూ ఉంటారు. భక్తులు తమ మొక్కులు హుండీ ద్వారా స్వామి వారికి సమర్పించుకుంటూ ఉంటారు.

అలా సాధారణ రోజుల్లో స్వామివారి హుండీ ఆదాయం 3 కోట్లకి పైగా ఉంటుంది. విశేషమైన పర్వదినాల్లో 4 కోట్లకి పైగా వస్తుంటాయి. కానీ సోమవారం రోజున స్వామివారికి హుండీ రూపేణా వచ్చిన ఆదాయం 6.18 కోట్లు.

స్వామివారికి ఒక రోజులో ఇంత మొత్తం రావడం తిరుమల చరిత్రలో ఇది రెండోసారి అని చెబుతున్నారు. 2018 జులై 26వ తేదీన 6.28 కోట్లు హుండీ ఆదాయంగా వచ్చింది. అప్పటి రికార్డు స్థాయి ఆదాయానికి నిన్నటి ఆదాయం దగ్గరగా వెళ్లడం విశేషం. భక్తుల రాక పెరగడమే ఇందుకు కారణమని ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు.

గత రెండేళ్లుగా కోవిడ్ నిబంధనల కారణంగా చాలామంది తిరుమల రాలేకపోయారు. నిన్నమొన్నటి వరకూ విపరీతమైన ఎండల కారణంగా ఇల్లు కదలలేకపోయారు. ఇక ఇప్పుడు స్కూళ్లు తెరుస్తున్నవేళ వెళ్లి పద్దామని భావించేవారు ఎక్కువగా ఉంటారు. నిన్నమొన్నటి వరకూ పెళ్లిళ్లు విపరీతంగా జరిగాయి. అందువలన కొత్త దంపతులతో తిరుమలను దర్శించుకునేవారి సంఖ్య ఎక్కువ. ఈ కారణాలుగా రద్దీ పెరిగింది .. స్వామివారికి సమర్పించే కానుకలు పెరిగాయి అనుకోవచ్చు.

ప్రధానితో మోదీ అగ్రదూత్ పత్రికల అభినందన

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అగ్రదూత్ గ్రూపు వార్తా పత్రికల స్వర్ణోత్సవాలను 2022వ సంవత్సరం జులై 6వ తేదీ నాడు సాయంత్రం 4:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించనున్నారు. ఈ సందర్భం లో అగ్రదూత్ స్వర్ణోత్సవ కమిటి చీఫ్ ప్యాట్రన్, అసమ్ ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మ కూడా హాజరు అవుతారు.

అగ్రదూత్ ను అస్సామీ భాష కు చెందిన, వారం లో రెండు

(మిగతా 2లో)

రైతుబజార్‌లో కమిషనర్ పర్యటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో ప్లాస్టిక్ నిషేధం కఠినంగా అమలు చేస్తున్నామని అందుకు సంబంధించి వ్యాపారస్తులు సైతం గుడ్డ సంచులను మాత్రమే వినియోగించే విధంగా వినియోగ దారులను ప్రోత్సహించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. ఈమేరకు జివిఎంసి 45వ వార్డు నరసింహా నగర్ రైతు బజారులో మంగళవారం వార్డు కార్పొరేటర్ కంపా హనోకతో కలిసి జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ విస్తృత పర్యటన చేపట్టారు. కొంతమంది వ్యాపారస్తులు పద్ద ప్లాస్టిక్ సంచులను గుర్తించిన ఆయన ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరం అని సూచిస్తూ వారికి గుడ్డ సంచులను అందజేశారు. ప్రజలు స్వచ్ఛందంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు వివరిస్తూ జివిఎంసి అధికారులతో పాటుగా, సచివాలయ సిబ్బంది విస్తృత ప్రచారం చేపట్టారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం పై పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, నగరంలో ప్లాస్టిక్ బ్యాగులు పూర్తిగా కనుమరుగు అవుతున్నాయన్నారు. అందులో భాగంగా నిత్యం సచివాలయ సిబ్బందిని సమన్వయ పరుస్తూ ఎక్కడికక్కడ ప్లాస్టిక్ వినియోగంవల్ల కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటికే ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలు స్పందిస్తున్నారని చాలా ప్రాంతాల్లో ప్రజలు గుడ్డ సంచులను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. నగరంలో ప్రతి ఒక్కరు వస్తువుల కొనుగోలుకు వస్త్ర సంచులే తీసుకువెళ్లాలన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పరిసరాల శుభ్రత, ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.వి.సి.ఎల్ శాస్త్రి, అయిదవ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, సచివాలయ సిబ్బంది, మలేరియా సిబ్బంది, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాకిట్లు పంపిణీ చేసిన కలెక్టర్ మల్లిఖార్జున

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్య పై దృష్టి సారించాలని సూచించారు. మంగళవారం ముడవ విడత జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమం పెందుర్తి మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. తొలుత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా ఆదోనిలో ప్రారంభించగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లిఖార్జున జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు తెరవకముందే అమ్మఒడి ని అందిస్తూ, విద్యాకానుక ద్వారా పాఠశాలల ప్రారంభానికి ముందు విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతోందన్నారు. ఈ విద్యాకానుక ద్వారా మూడు జతల ఏక రూప దుస్తులు, ఒక నాణ్యమైన స్కూలు బ్యాగు, స్కూల్ షూస్, రెండు జతల సాక్సులు, ఒక బెల్టు, బైలింగ్వల్ పాఠ్య పుస్తకాలు (ఇంగ్లీష్/తెలుగు), వర్కు బుక్స్, నోట్ బుక్స్, డిక్షనరీ మొదలగు తొమ్మిది రకాల వస్తువులను విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 1,01,370 మంది విద్యార్థులకు ఈ కిట్లను

అందించటం జరుగుతుందన్నారు. ఈ నెల 31 లోపు కిట్లను ప్రధానోపాధ్యాయులు ద్వారా పిల్లలకు పంపిణీ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు అన్ని పథకాలు అందాలని, వారు అభివృద్ధిలో ముందుకు దూసుకు పోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో అధిక శాతం మహిళలే లబ్ధి చెందుతున్నారు అన్నారు.

పెందుర్తి శాసనసభ్యులు అప్పంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖలు మారిపోయాయి అన్నారు. ముఖ్యమంత్రి గారు పిల్లల చదువుకు ప్రథమ ప్రాధాన్యం కల్పిస్తున్నారని, దీని ద్వారా పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

విద్యాకానుక విడుదల చేసిన ముఖ్యమంత్రి

పథకాన్ని తీసుకొచ్చి, రోజూ మెనూ మారుస్తూ.. పౌష్టికాహారం ప్రతి పిల్లవాడికి చేరాలన్న ఉద్దేశ్యంతో జగనన్న గోరుముద్ద పథకాన్ని తీసుకొచ్చామన్నారు. శ్రమంతుల పిల్లలకు మల్లే మెరుగైన చదువుల కోసం...బడులలో ఇంగ్లిషు మీడియం తీసుకొచ్చామని జగన్ తెలిపారు. బైలింగువల్ టెక్స్టుబుక్స్ పాటు వారికి చదువులు సులభంగా అర్థమయ్యే విధంగా.. ఇంకామెరుగైన చదువులు అందుబాటులోకివచ్చే విధంగా.. ఆ పిల్లలకు సహాయకారిగా ఉండేటట్లుగా, శ్రమంతుల పిల్లలు మాత్రమే రూ.24 వేలు కడితే.. అందుబాటులో ఉండే బైజూస్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నామని జగన్ వెల్లడించారు. తద్వారా ఆ బైజూస్ యాప్ కూడా మన పిల్లలకు అందుబాటులోకి తీసుకొచ్చే కార్యక్రమం చేస్తున్నామన్నారు.రేపటితరం భవిష్యత్తుమీద దృష్టిపెట్టిన ఏకైక ప్రభుత్వం మనది. 10 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలో పిల్లలు ఎలాంటి పోటీని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఆ పిల్లలు పోటీలో నిలబడగలుగతారా ? లేదా ? ఆ పోటీలో నిలబడ్డమే కాకుండా... ప్రపంచంతో పోటీపడి నెగ్గుకు రావాలన్న ఆరాటంతో మొత్తం విద్యావ్యవస్థలోనే మార్పులు తీసుకువచ్చామన్నారు.

స్కూళ్లలో పెరిగిన పిల్లల సంఖ్య విద్య కానుక ద్వారా ఇస్తున్న కిట్లలో ప్రతియేటా ఒకవైపు నాణ్యత పెంచుకుంటూ పోతున్నామని, మరోవైపున విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతూ పోతుందని జగన్ సంతోషంగా చెప్పారు.. ఇలా నాణ్యత పెంచే కొద్దీ, విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ, విద్యాకానుక పథకం మీద పెడుతున్న ఖర్చు కూడా పెరుగుతూ పోతుందన్నారు. అయినప్పటికీ ఎక్కడా కూడా మీ జగన్.. అంటే ఆ పిల్లలకు మేనమామ ఎక్కడా వెనుకడుగు వేయలేదని ఆ పిల్లలకు తెలియజేస్తున్నాను. నా చెల్లెమ్మలకు అంటే ఆ పిల్లల తల్లులకు తెలియజేస్తున్నానన్నారు. మొట్టమొదటి సంవత్సరం 2020-21 విద్యా సంవత్సరంలో నగటున ఒక్కో కిట్‌కు రూ.1531ఖర్చు చేశామని, మొత్తంగా 42,34,322 మంది పిల్లలకు రూ.650 కోట్లు ఖర్చు చేస్తూ ఆ ఏడాది విద్యాకానుక కిట్‌లు అందజేశామన్నారు. ఆ తర్వాత 2021-22లో ఒక్కో కిట్‌కు నగటున రూ.1726 ఖర్చు చేస్తూ..45,71,051 మంది పిల్లలకు రూ.790 కోట్లు వ్యయంతో విద్యాకానుక కిట్లు అందజేశాం. ఈ సంవత్సరం మూడో ఏడాదికి వచ్చేసరికి... ఏకంగా ఒక్కో కిట్టుకు రూ.1964 ఖర్చైంది. అందే దాదాపు రూ.2 వేలు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్లలో చేరుతారని భావిస్తున్నాం. వాళ్లను కూడా దృష్టిలో పెట్టుకుని దాదాపు 47 లక్షల మంది పిల్లలకు విద్యా కానుక కిట్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నాం. దీనికోసం రూ.931 కోట్లు ఖర్చు చేయబోతున్నామన్నారు.

బైజూస్ తో పెనుమార్పులు దీంతో పాటు ఈ సంవత్సరం ఆ పిల్లల జీవితాలను మెరుగుపర్చేందుకు ఇంకో అడుగు ముందుకు వేశామని, ప్రతి పిల్లవాడు, ప్రతిపాప 8వతరగతిలోకి అడుగుపెడితే చాలు.. ప్రతి ఒక్కరికీ ఈ సెప్టెంబరు అంటే మరో రెండు నెలల్లోనే ఒక ట్యాబ్ కూడా ఇస్తున్నామని జగన్ తెలిపారు. దాని విలువ దాదాపు రూ.12వేలు అని అంచనా వేశామన్నారు. 4.70 లక్షల మంది పిల్లలు 8వతరగతిలోకి అడుగుపెట్టబోతున్నారని, ట్యాబ్ విలువ రూ.12 వేలు అంటే మరో రూ.500 కోట్లు పిల్లల భవిష్యత్ మీద ఖర్చు పెట్టబోతున్నామన్నారు. బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకుని ఆ ఎడ్యుకేషనల్ కంటెంట్ అంతా సులభంగా అర్థమయ్యే విధంగా ఆ ట్యాబ్‌లోకి అనుసంధానం చేయబోతున్నామని జగన్ తెలిపారు. రేపు మన పిల్లలు 2025 మార్చిలో సీబీఎస్ఈ పరీక్షలు ఇంగ్లిషు మీడియంలో రాస్తే వారు మెరుగైన ఫలితాలతో బయటపడాలి, మంచి చదువులు రావాలన్న ఉద్దేశ్యంతో బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకుని, ట్యాబులు కూడా ఇచ్చి 8 వతరగతి నుంచి పిల్లలను చేయిపట్టుకుని నడిపించే కార్యక్రమం చేస్తున్నామన్నారు.

అమర్ నాథ యాత్రకు తాత్కాలిక అవరోధం

అనుకూలించకపోవడంతో హిమలింగ దర్శనానికి తాత్కాలికంగా భక్తులను అనమతించడం లేదన్నారు. ఈ ఏడాది జూన్ 30న ప్రారంభమైన ఆయాత్ర 43 రోజులపాటు కొనసాగనుంది.

ప్రధానిచే నేడు అగ్రదూత్ పత్రికల ఆవిష్కరణ

రోజుల పాటు వెలువడే పత్రిక గా ప్రారంభించడం జరిగింది. దీనిని అసమ్ కు చెందిన సీనియర్ జర్నలిస్టు ప్రేకనక్ సేన్ దేకా గారు ఏర్పాటు చేశారు. 1995వ సంవత్సరం లో దిన పత్రిక దైనిక్ అగ్రదూత్ ను ప్రారంభించడమైంది. ఈ పత్రిక అసమ్ లో ఒక విశ్వసనీయమైనటువంటి మరియు ప్రభావవంతమైనటువంటి గళం గా పేరు తెచ్చుకొంది.

విద్యాకిట్లు పంపిణీ చేసిన కలెక్టర్ మలిఖార్జున

వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. మధ్యాహ్న భోజన పథకం కింద మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం అందించటం జరుగుతోందని, ప్రభుత్వం అందిస్తున్న మెనూ గురించి వివరించారు . పెందుర్తి నియోజకవర్గంలో నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి కొరకు 21కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు.

మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్యం, వ్యవసాయంపై దృష్టిసారించారని, ముఖ్యంగా విద్యపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పేద ప్రజలు సైతం తమ పిల్లల్ని కార్పొరేట్ స్థాయిలో చదివేలా ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం ద్వారా తీర్చిదిద్దుతున్నదని అన్నారు. పాఠశాలలు తెరచేనరికి విద్యార్థులకు అవసరమైన మొత్తం సామాగ్రిని విద్యాకానుక ద్వారా ప్రభుత్వమే అందిస్తోందని, గోరుముద్ద ద్వారా నాణ్యమైన , పౌష్టికాహారాన్ని అందిస్తోందని అన్నారు.

అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అతిథులతో కలిసి పంపిణీ చేసారు.

కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ ఎం.ఎల్. సి రఘువర్మ తో కలిసి పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఎల్. సి రఘువర్మ , బాలల హక్కు కమిషన్ మెంబర్ సీతారాం, డిఆఓ చంద్రకళ, డీసీఎంఎస్ వైర్ పర్సన్ పల్ల చినతల్లి , కార్పొరేటర్ లు, జెడ్పీటిసి, ఎంపిపి, విద్య శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఐకానిక్ వీక్ సెలబ్రేషన్స్‌లో ఎంపీ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 75 వసంతాల ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా విశాఖపట్నం ఆర్‌ఐఎన్‌ఎల్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న వివేకానంద నగర్ వద్ద మంగళవారం జరిగిన ఐకానిక్ వీక్ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు స్టీలు వినియోగంపై ప్రజలలో అవగాహన, భద్రత నియమాలను తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ కార్పొరేట్ సర్వీసెస్ గాంధీ , జనరల్ మేనేజర్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ ఆర్ పి శర్మడీజీఎం ద్వారం స్వామి ,ఏజీఎం దుర్గాప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలకు ఎంపిక

విజయనరం: డా. వైఎస్సార్ స్పోర్ట్స్ స్కూల్, కడప నందు 4వ తరగతిలో ప్రవేశించేందుకు గాను ఈ నెల 11వ తేదీ నుంచి 26 వరకు మూడు దశల్లో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎంపిక ప్రక్రియ జరుగుతుందని డీఎస్‌డీవో పి. అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన ప్రకటన మంగళవారం విడుదల చేశారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి క్రీడా పాఠశాలలో 40 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 20 బాలురకు, 20 బాలికలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. 01.08.2022 నాటికి ఎనిమిదేళ్లు నిండి తొమ్మిది సంవత్సరాల వయసు దాటని వారు దరఖాస్తు చేసుకొని ఎంపికలకు హాజరుకావాలని ఆయన సూచించారు. ఎలాంటి వయసు సడలింపులు ఉండవని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మండల స్థాయిలో ఈ నెల 11 నుంచి 18వ తేదీ వరకు, జిల్లా స్థాయిలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. మండల స్థాయి ప్రక్రియ పూర్తి చేసుకున్న విజయనగరం జిల్లాలోని అభ్యర్థులకు ఈ నెల 20వ తేదీన రాజీవ్ స్టేడియంలో ఎంపిక ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన అభ్యర్థులకు తుది ప్రక్రియ ఈ నెల 25, 26 తేదీల్లో గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉంటుందని వివరించారు. అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంఈవోలు సమన్వయంతో వ్యవహరించి స్థానికంగా జరిగే ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని డీఎస్‌డీవో సూచించారు.

ప్రతీ ఒక్కరూ చదువుకొనేలా చూడాలి

బాడంగి (విజయనగరం): విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో బాటు, జీవిత జ్ఞానాన్ని కూడా పంచాలని, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ చదువుకొనే విధంగా ప్రోత్సహించాలని, ఏ ఒక్క విద్యార్థీ, ఏ కారణం చేతా చదువుకు దూరం కాకూడదని ఆమె స్పష్టం చేశారు.

బాడంగి జిల్లాపరిషత్ పాటశాలలో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమం, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. జిల్లాలోని 1,70,232 మందికి రూ. 33,43,35,648 విలువైన విద్యా కానుక కిట్ల పంపిణీని ప్రారంభించారు. అంతకు ముందు కర్నూలు జిల్లా ఆదోనిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి ప్రారంభించిన జగనన్న విద్యా కానుక కార్యక్రమాన్ని డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో బాటు, జీవితానికి సంభందించిన ఇతర అంశాల పట్ల కూడా అవగాహన కల్పించి, అర్థవంతమైన జీవనాన్ని అలవాటు చేయాలని సూచించారు. బడి ఈడు పిల్లలంతా తప్పనిసరిగా చదువుకొనేటట్లు చూడాలని కోరారు. వివిధ కారణాలవల్ల మధ్యలో బడి మానేసిన వారి చదువును ఏదో ఒక రూపంలో కొనసాగేలా చూడాలని సూచించారు. కొవిడ్ కారణంగా చదువు దెబ్బతింది, ప్రాథమిక పాటశాల విద్యార్థులపై మరింత శ్రద్ధ పెట్టి, గత పాఠాలను పునశ్చరణ చేయించాల్సిన అవసరం వుందన్నారు. అడపిల్లలు కూడా, చదువును పూర్తి చేసి, ఆర్థికంగా తమ కాళ్ళమీద నిలబడే వరకు వివాహం చేసుకోకూడదని సూచించారు. ఇటీవల కాలంలో చదువుకొనే వారి సంఖ్య బాగా పెరిగిందని, ఆడపిల్లల సంఖ్య ఎక్కువగా ఉండటం అభినందనీయమని అన్నారు. పదోతరగతి విద్యార్థులకు ఇంటర్లో ఉన్న విద్యావకాశాలపై ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు. అవసరాన్ని బట్టి ఇంటర్ హెచ్ఈసి, సిఈసి గ్రూపుల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడతామని కలెక్టర్ చెప్పారు.

ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కేరళ కు ధీటైన విద్యావ్యవస్థను ప్రవేశపెట్టడం ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాటశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకువెళ్ళారని కొనియాడారు. ఒక్కో విద్యార్థికి రూ.1964 విలువైన అత్యంత నాణ్యమైన 8 రకాల వస్తువులతో విద్యా కానుకను అందించడం జరుగుతుందని చెప్పారు. త్వరలో 8 వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను ఉచితంగా ట్యాబ్ లను అందజేయనున్నట్లు తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు మాట్లాడుతూ, విద్య కోసం ఇంత ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ముఖ్యమంత్రి ఎన్నో సంస్కరణలు ప్రవేశపెడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు వినియోగించుకొని, ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో కేజబివి సెక్రటరీ నాగమణి, డీఈవో డాక్టర్ జయశ్రీ, సమగ్ర శిక్ష ఏపిసి డాక్టర్ స్వామి నాయుడు, జెడ్పీటీసీ సెద్దింటి రామారావు, ఎంపిపి బి. గౌరి, ఎంపీడీఓ బి.అక్కారావు, తాసిల్దార్ బాలమురళి కృష్ణ, ఎంఈఓ జి.కృష్ణమూర్తి, హెచ్ఎం ఎస్ శ్రీనాథరావు, సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసిలో రక్తదాన శిబిరం ప్రారంభించిన కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటి, రోటరీ క్లబ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంగళవారం జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరం ప్రత్యేకించి జివిఎంసి అధికారులు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంధ్రం రక్తాన్ని దానం చేయుట కొరకు ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ శిబిరంలో మొదటగా కమిషనర్ రక్తదానం చేశారు.

ఈ రక్తదాన శిబిరం జివిఎంసి నందు ఏర్పాటు చేసినందుకు, రెడ్ క్రాస్ సొసైటి, రోటరీ క్లబ్ ఆర్గనైజేషన్ వారికి కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ఎవరైనా ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే మంచిదన్నారు. రక్తదానం జీవనదానమని, ఒక బాటిల్ రక్త దానం చేస్తే ఒక జీవితాన్ని నిలబెట్టేవారమవుతామన్నారు. ఈ శిబిరంలో అందరూ పాల్గొని, రక్తదానం చేయడం ఒక మంచి పరిణామమన్నారు. ఒక్కసారి రక్తదానమిస్తే మరలా మనలో కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందన్నారు. ఇది ఆరోగ్యానికి చాల దోహదపడుతుందన్నారు. ఇలా రక్తదానం తరచూ చేయడం వలన కొన్ని జీవితాలను కాపాడేవారం అవుతామన్నారు. ఈ రోజు జివిఎంసి నందు అధికారులు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంధ్రం రక్తదానం చేశారన్నారు. రోటరీ క్లబ్ వారు 90యూనిట్లు, రెడ్ క్రాస్ సొసైటీ వారు 82 యూనిట్లు, మొత్తం 172 యూనిట్లు రక్తాన్ని ఈ శిబిరంలో సేకరించడమైనదన్నారు.

అనంతరం, రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ శివనాగేంద్ర రెడ్డి, రోటరీ క్లబ్ చైర్మన్ కె. రాజు మాట్లాడుతూ ఇటువంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పించడమైనదన్నారు. రక్త దానం ప్రాణదానంతో సమానమన్నారు. ఈ రోజు జివిఎంసిలో ఈ శిబిరం ఏర్పాటుకు సహకరించిన జివిఎంసి కమిషనర్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ శిబిరాన్ని జివిఎంసిలో ఉద్యోగులకు ఏర్పాటు చేయాలని సూచించిన డిప్యుటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు ఈ శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

ఈ శిబిరంలో జివిఎంసి అధికారులు, పలు డాక్టర్లు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఈజెడ్)లో భూముల సర్వే పనులు సకాలంలో పూర్తి చేసి రైతుల పేరిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టరు దా.కృతికా శుక్ల అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కృతికా శుక్ల.. జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, ఎస్ఈజెడ్, రెవెన్యూ, ప్రైవేట్ ప్రతినిధులతో ఎస్ఈజెడ్ భూముల సర్వే, రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఎస్ఈజెడ్ భూములకు సంబంధించి తొండంగి, యు.కొత్తపల్లి మండలాలలో సర్వే, రిజిస్ట్రేషన్ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. తొండంగి మండలంలో 43.58, యు.కొత్తపల్లి మండలంలో 12.32 ఎకరాల్లో సర్వే, 89.69 ఎకరాల్లో రిజిస్ట్రేషన్ పనులు పూర్తి చేయాల్సి ఉందని కలెక్టరు తెలిపారు. ప్రతివారం అధికారులు నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయలన్నారు. ఇందుకు ఎస్ఈజెడ్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో ఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు బివి.రమణ, జే. సీతారామరావు, ఎస్ఈజెడ్ ప్రైవేట్ సంస్థల వైస్ ప్రెసిడెంట్ సీఆర్ఎం.నాయుడు, ప్రతినిధులు వి.దుర్గాప్రసాద్, సివిఎస్ రాజు, జే. భాస్కర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఈజెడ్ భూములపై కాకినాడ కలెక్టర్ సమీక్ష

పంచాంగం

బుధవారం 6-7-2022
శుభకృత్ నామ సంవత్సరము
గ్రీష్మ రుతువు దక్షిణాయనం
ఆషాఢ మాసం

తిథి : శు. సప్తమి రా. 07.43
నక్షత్రం : ఉత్తర ఉ. 11.40
వర్జ్యం : రా. 08.15 ల 09.53

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

బొబ్బిలి అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష

బొబ్బిలి, (విజయనగరం): అభివృద్ధి పనుల విషయంలో జాప్యం జరిగితే చర్యలు తప్పవని, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి స్పష్టం చేశారు. ఉపాధిహామీ కన్వర్జెన్సీ పనుల్లో భాగంగా చేపట్టిన వివిధ భవనాల నిర్మాణాన్ని ఆగస్టు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. బొబ్బిలి రెవెన్యూ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై, స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. శాఖల వారీగా, పథకాల వారీగా ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు.

జగనన్న గృహనిర్మాణాన్ని వేగవంతం చేయాలని, కాలనీల్లో త్రాగునీరు, విద్యుత్ సరఫరా తదితర మౌలిక వసతులను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధిహామీ కన్వర్జెన్సీ పనులపై సుదీర్ఘంగా సమీక్షిస్తూ, ఈ వారంలో అన్ని డిజిటల్ లైబ్రరీల నిర్మాణాన్ని ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఆర్‌బికెలు, బల్క్‌మిల్క్ కేంద్రాలు, వెలనెస్ కేంద్రాల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇదే వైఖరి కొనసాగిస్తే చర్యలు తీసుకోకతప్పదని హెచ్చరించారు. విధి నిర్వహణను తేలిగ్గా తీసుకోవద్దని, క్రిందిస్థాయి సిబ్బందిని చైతన్యపరచాలని సూచించారు. ఇప్పటికే సిమ్మెంటు సరఫరా మొదలయ్యిందని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భవనాలను ఆగస్టు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మరింత క్రియాశీలకంగా పనిచేయాలని ఆదేశించారు. జలజీవన్ మిషన్ పనులకు నిధులకొరత లేదని, వెంటనే పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ప్రతీ పంటకూ ఈ-క్రాప్ నమోదు అత్యంత కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. అందువల్ల ఈ-క్రాప్ నమోదు శతశాతం జరిగేలా చూడాలని, తప్పులు జరగకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. ఈ-క్రాప్ నమోదులో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఖరీఫ్‌కు అవసరమైన విత్తనాలను, ఎరువులను పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, పిల్లలకు భోజన కార్యక్రమంపై ఆరా తీశారు. లబ్ధిదారులంతా కేంద్రాలకు వచ్చి భోజనం చేసేలా చూడాలని సూచించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను ఎన్ఆర్‌సికి పంపించాలని, నిరుపేద తల్లులకు ఈ కేంద్రాల్లో ఉపాధి కల్పించేందుకు కూడా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అవసరమైన పిల్లలను చిల్డ్రన్ హోమ్‌కు తరలించాలని సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, బొబ్బిలి ఆర్‌డిఓ పి.శేషాలెజ, హౌసింగ్, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, ఐసిడిఎస్ అధికారులు, డివిజన్‌లోని ఎంపిడిఓలు, తాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.8కోట్లతో త్రాగునీటి సమస్యకు పరిష్కారం : కలెక్టర్

బొబ్బిలిలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి రూ.8 కోట్లతో వివిధ పనులకు ప్రతిపాదనలు పంపించినట్టు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి చెప్పారు. బొబ్బిలి సమగ్రాభివృద్ధికి అన్ని రకాల చర్యలూ తీసుకున్నామని అన్నారు. త్వరలో ఆర్‌డిఓ కార్యాలయ భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. సమీక్షా సమావేశం అనంతరం, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ శేషాలెజతో కలిసి ఆమె బొబ్బిలిలో మీడియాతో మాట్లాడారు. జూలై 10 నుంచి వివిధ ప్రాజెక్టుల్లో సాగునీటిని విడుదల చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ ముందుగానే ప్రారంభమైనప్పటికీ, ప్రాజెక్టుల్లో విడుదల చేసేందుకు అవసరమైన నీరు కూడా సిద్ధంగా ఉందని చెప్పారు. ఆగస్టు నెలాఖరుకి కన్వర్జెన్సీ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. జగనన్న గృహనిర్మాణంపై మాట్లాడుతూ, లబ్ధిదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, జిల్లాలో ఇప్పటివరకు ఇళ్లు కట్టని సుమారు 7,600 ఇళ్లను త్వాత్కాలికంగా రద్దు చేశామని చెప్పారు. వారి స్థానంలో అర్హులైన వారికి కొత్తగా ఇళ్లు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఇప్పుడు తాత్కాలికంగా రద్దయిన వారికి మరోసారి ఇళ్లు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు నిర్మించాల్సిందేనని స్పష్టం చేశారు. గృహనిర్మాణంలో విజయనగరం జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందని, ఇప్పటివరకు సుమారు రూ.350 కోట్లను బిల్లులు క్రింద లబ్ధిదారులకు చెల్లించడం జరిగిందని, దాదాపు 90శాతం ఇళ్ల నిర్మాణం ప్రారంభమయ్యిందని కలెక్టర్ వివరించారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 6-7-2022

పంచముఖ ఆంజనేయుడు

శ్రీరాముని రక్షించడం కోసం ఆంజనేయుడు పంచముఖునిగా మారిన వైనం రామాయణంలోనే కనిపిస్తుంది. ఆనాటి నుంచే ఆంజనేయుని పంచముఖునిగా కొలుచుకునే సంప్రదాయం మొదలైంది.

మైరావణ వృత్తాంతం: రామాయణంలో రావణుడు సీతను అపహరించడం, సీతను తిరిగి అప్పగించమంటూ రాముడు పంపిన రాయబారం బెడిసికొట్టడం... తెలిసిందే! సీతను చేజిక్కించుకునేందుకు రామరావణుల మధ్య భీకర సంగ్రామం మొదలవుతుంది. రాముడు సాధారణ మానవుడే కదా అనుకుంటూ పోరులోకి దిగిన రావణుడు, యుద్ధం గడుస్తున్న కొద్దీ తన సైన్యం పల్చబడిపోవడాన్ని చూసి ఆశ్చర్యపోతాడు. తన కుమారుడైన ఇంద్రజిత్తు సైతం యుద్ధంలో నేలకూలడంతో బెంబేలుపడిపోతాడు. వెంటనే పాతాళలోకానికి అధిపతి అయిన తన బంధువు మైరావణుని సాయం కోరతాడు. మైరావణుడి నుంచి రామలక్ష్మణులకు ప్రమాదం పొంచి ఉందని గ్రహించిన హనుమంతుడు వారి చుట్టూ ఎంత కాపలాను ఉంచినా.... అందరి కళ్లూ కప్పి రామలక్ష్మణులను పాతాళలోకానికి అపహరించుకుపోతాడు మైరావణుడు.

హనుమంతుని పయనం: రామలక్ష్మణులను వెతుక్కుంటూ తాను కూడా పాతాళానికి చేరుకుంటాడు హనుమంతుడు. అక్కడ మైరావణుని రాజ్యానికి రక్షగా నిలుచున్న మకరధ్వజుడు అనే వింతజీవిని చూస్తాడు. ఇంతకీ ఆ మకరధ్వజుడు మరెవ్వరో కారనీ... తన శరీరం నుంచి వెలువడిన స్వేదాన్ని ఓ జలకన్య గ్రహించడం వల్ల జన్మించిన తన కుమారుడేనని తెలుస్తుంది. అయినా ఉద్యోగధర్మాన్ని అనుసరించి మకరధ్వజుడు, హనుమంతునితో యుద్ధానికి సిద్ధపడతాడు. ఇరువురి మధ్యా జరిగిన భీకర పోరులో హనుమంతునిదే పైచేయి అవుతుంది.

మైరావణుని సంహారం: మైరావణుని రాజ్యంలో ప్రవేశించిన ఆంజనేయుడు అతనితో యుద్ధాన్ని ఆరంభిస్తాడు. కానీ ఒక ఉపాయాన్ని సాధిస్తే తప్ప మైరావణునికి చావు సాధ్యం కాదని తెలుసుకుంటాడు. మైరావణుని పురంలో ఐదు దిక్కులా వెలిగించి ఉన్న దీపాలను ఒక్కసారిగా ఆర్పితే కానీ అతనికి చావు మూడదని తెలుస్తుంది. అందుకోసం తూర్పు, పశ్చిమము, ఉత్తరము, దక్షిణము, ఊర్ధ్వముఖం... ఇలా అయిదు దిక్కులా అయిదు ముఖాలను ధరించి, అయిదు దీపాలను ఒక్కసారిగా ఛేదిస్తాడు. పంచముఖాలతో పాటుగా ఏర్పడిన పది చేతులలో ఖడ్గం, శూలం, గద వంటి వివిధ ఆయుధాలను ధరించి... మైరావణుని అంతం చేస్తాడు. అతనే పంచముఖాంజనేయుడు.

పంచముఖాల ప్రాశస్త్యం: అయిదు అనే సంఖ్య పంచభూతాలకు సంకేతం. అయిదు కర్మేంద్రియాలతో మనిషి ప్రపంచంలో మనుగడను సాధిస్తూ, అయిదు జ్ఞానేంద్రియాలతో ఈ సృష్టిని అర్థం చేసుకుంటున్నాడు. అలాంటి అయిదు సంఖ్య గురించి చెప్పేదేముంది. స్వామివారి పంచముఖాలలో ఒకో మోముదీ ఒకో రూపం. తూర్పున ఆంజనేయుని రూపం, దక్షిణాన నారసింహుని అవతారం, పశ్చిమాన గరుడ ప్రకాశం, ఉత్తరాన వరాహావతారం, ఊర్ధ్వముఖాన హయగ్రీవుని అంశ. అలాగే ఆ అయిదు ముఖాలు తన భక్తులను అయిదు రకాల అభయాన్ని అందిస్తూ ఉంటాయి. నారసింహ ముఖం విజయాన్ని, గరుడ రూపం దీర్ఘాయుష్షునీ, వరాహము అష్ట ఐశ్వర్యాలనీ, హయగ్రీవుడు జ్ఞానాన్నీ, ఆంజనేయ రూపం అభీష్టసిద్ధినీ కలుగచేస్తాయి. ఇంతటి శక్తిమంతమైన అవతారం కాబట్టే రాఘవేంద్ర స్వామి సైతం ఆంజనేయుని పంచముఖ రూపంలోనే దర్శించారు.

జూలై 11న కలెక్టరేట్ వద్ద సీపీఎం మహా ధర్నా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజలు సమస్యలు తెలుసుకోవడం, ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లడం, ప్రజలను సమీకరించడం, సమస్యలు పరిష్కారమయ్యే వరకు కృషి చేసే లక్ష్యంతో "జనం కోసం ఇంటింటికి సిపిఎం కార్యక్రమం" చేపట్టింది. ప్రజలు విశేషంగా స్పందించారు. తమ సమస్యలను సిపిఎం సర్వే బృందాల వద్ద ఏకరువు పెట్టారు. ప్రభుత్వాలు మారుతున్నా తమ సమస్యలు "ఎక్కడ వేసిన గొంగళి అక్కడ వున్న చందంగా" వుంది. కనీస సదుపాయాలు లేవు. ఆదాయాలు తక్కువ, భారాలు ఎక్కువ. బ్రతుకు భారంగా వుంది. మా సమస్యలు పరిష్కారం కావాలి అంటూ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేసారు. ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11 (సోమవారం) ఉ?10గం?లకు కలెక్టరు ఆఫీస్ వద్ద మహా ధర్నా జరుగుతుంది. ప్రజలు తమ సమస్యల ధరకాస్తులతో పెద్ద ఎత్తున ఈ ధర్నాకు తరలి రావాలని కొరుతూ ఈరోజు జరిగిన సిపిఎం జిల్లాకార్యాలయంలో జరిగిన ప్రస్‌మీట్‌లో భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) గోదపల్లి అవిష్కరించింది.

రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికలు వస్తే ప్రజలు గుర్తుకొస్తారు. సమస్యలు గుర్తుకొస్తాయి. హామీలిస్తారు. అధికారం చేపట్టినా, ప్రతిపక్షంలో వున్నా ప్రజల సమస్యలు ప్రధానం కాదు. ఏటికి తోడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పట్టణ సంస్కరణల పేరుతో ప్రజలపై పెద్ద ఎత్తున పన్నులు, ప్రజలకు ప్రభుత్వం అందించే ప్రతీ సేవకు యూజర్ ఛార్జీల పేరుతో భరలు భారాలు వేస్తోంది. విద్యుతను ప్రైవేటుపరం చేస్తోంది.ఈ దుష్ట విధానాలను జగన్ ప్రభుత్వం ఎదిరించడం లేదు సరి కదా! అన్ని రాష్ట్రాల కన్నా ముందే మన రాష్ట్రంలో అమలు చేస్తోంది. అధికార పార్టీతో పాటు రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా కేంద్రంతో పోరాడాలి. మన రాష్ట్రానికి రావల్సిన నిధులు, హక్కులు రాబట్టాలి. కానీ పిరెవ్వరూ కేంద్ర బిజెపిని నిలదీసేందుకు సిద్ధపడడం లేదు. ప్రజల ప్రయోజనాల కన్నా తమ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. బిజెపికి ఇది ఒక వరంగా మారింది. కనుకనే రోజు రోజుకీ ప్రజలపై భారాలు, సమస్యలు తీవ్రమౌతున్నాయి.

కష్టాల్లో వున్న ప్రజలకు అండగా నిలిచేందుకు సిపిఎం పార్టీ నిబద్ధతతో కృషి చేస్తోంది. ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో వచ్చిన ప్రతీ సమస్య పరిష్కారమయ్యే వరకు అండగా వుంటుంది. ప్రజలు కూడా ఇందుకు సహకరించాలి. దీనిలో భాగంగా ఈ నెల 11న ఉదయం 10 గ?లకు విశాఖ జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద జరిగే మహాధర్నాకు ప్రజలు తమ సమస్యల వినతిపత్రాలతో పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

తెలుగు విభాగ అధ్యాపకులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగ అధ్యాపకులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించబడింది. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత సీనియర్ తెలుగు ఆచార్యులు,పూర్వ తెలుగు శాఖాధిపతి ఆచార్య వేదుల సుబ్రమణ్య శాస్త్రి హాజరై స్నాతకోత్తర విద్యార్థులకు పాఠ్యాంశాలు ఎలా బోధించాలి,ప్రాచీన సాహిత్య మాధుర్యాన్ని విద్యార్థులకు ఎలా విశ్లేషణ చేస్తే వాళ్ళు జీవితాంతం ఎలా గుర్తించుకుంటారు అనే విషయాలపై కూలంకుషంగా తర్ఫీదు ఇచ్చారు.ప్రస్తుత సమాజం పాశ్చాత్య నాగరికత ప్రభావం తో సాహిత్యానికి తక్కువ ప్రాధాన్యత ఇస్తుందని కానీ మన ప్రాచీన సాహిత్యాన్ని అధ్యయనం చేసినట్లయితే ఎన్నో అమూల్యమైన అంశాలు మానవ జీవితానికి ఉపయోగపడే విధంగా రచించబడ్డాయని ముఖ్యంగా ప్రాచీన సాహిత్యాన్ని చదివి ఆకళింపు చేసుకునే కొద్దీ నూతన దృక్కోణం ఆవిష్కరించబడుతుందని దానిని సమాజానికి అందించే భాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. మానవ జీవితానికి అలంభనమైన జీవన సత్యాలు సాహిత్యం ద్వారానే అందగలవని అది తెలుసుకున్న నాడు మానవజీవితం పరిపూర్ణమౌతుందని వెల్లడించారు.ఈ కార్య క్రమంలో తెలుగు ఆచార్యులు డా ఏ సీతారత్నం ,డా ఏ ఈశ్వ రమ్మ ,డా బూసి వెంకటస్వామి ,డా కె రత్నశేఖర్ ,డా పి లావ ణ్య ,శ్రీ ఏ వెంకటేశ్వర్లు (యోగి) తదితరులు పాల్గొన్నారు.

మహేష్‌కు బండారు అభినందన

పరవాడ, (విశాఖ సమాచారమ్): టిడిపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న పరవాడ గ్రామ యువజన నాయకుడు గండి మహేష్ సేవలను మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి అభినందించి వారి గృహములో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు శ్రమించి సైనికుడిలా పని చేస్తానని బండారు కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పైల బుజ్జి, పైల కృష్ణ, పట్రి చంద్రశేఖర్, అనిమిరెడ్డి శ్రీను, జి ఈశ్వరరావు పాల్గొన్నారు.

జీవీఎంసీచే త్వరలో మహిళా మార్ట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో మహిళా మార్ట్ ప్రారంభానికి జివిఎంసి కమిషనర్ సూచనల మేరకు మల్కాపురంలో సన్నాహాలు చేస్తున్నట్లు సోమవారం యుసిడి(పి.డి.), కె.వి. పావు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెప్మా వారి ఆధ్వర్యంలో ఇదివరకే తిరుపతి, చిత్తూరు, గూడూరు, పులివెందుల, అద్దంకి తదితర ప్రాంతాలలో జగనన్న మహిళా మార్ట్ ను ప్రారంభించారని తెలిపారు. కమిషనర్ సూచన మేరకు జివిఎంసి పరిధిలో మల్కాపురంలో ఈ మార్ట్ కి మంచి గిరాకీ ఉంటుందని అందువలన మల్కాపురం లో జగనన్న మహిళా మార్ట్ ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా స్వయం సహాయక సంఘాలు(ఎస్.హెచ్.జి.), స్లం లెవల్ ఫెడరేషన్(ఎస్.ఎల్.ఎఫ్.) మరియు టౌన్ లెవల్ ఫెడరేషన్(టి.ఎల్.ఎఫ్) సభ్యుల నుంచి వాటాదనం రూ. 110/-లు మరియు సభ్యత్వ రుసుం కింద రూ.40/- లు, ఒక్కొక్కరికి మొత్తం రూ. 150/-లు చొప్పున మహిళా పరస్పర సహకార సంఘంలో రిజిస్ట్రేషన్ కాబడి, ఈ మార్ట్ ద్వారా అన్ని రకాల మహిళా సంఘాల ఉత్పత్తులు మరియు నిత్యావసరాలను విక్రయిస్తారని, ఇందులో సభ్యులే అన్ని బాధ్యతలూ నిర్వహిస్తారని తద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

దేశపాత్రునిపాలెంలో కానీసాగుతున్న అక్రమ నిర్మాణాలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం లో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. జీవీఎంసీ ప్లానింగ్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలు వ్యక్త పరుస్తున్నారు. ఇక్కడ తతంగం అంతా జీవీఎంసీప్లానింగ్ అధికారుల కనుసన్నల్లో జరుగుతుందని, స్థానికులు విమర్శనలు, పీటివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గండి పడుతుందని ఇప్పటికైనా జీవీఎంసీ ఉన్నతాధికారులు పీటిపై దృష్టి సారించి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ సర్వే నెంబర్ 241లో అక్రమ నిర్మాణం. గతంలో ఓ విద్యా సంస్థ యాజమాన్యం గెడ్డను ఆక్రమించి ఈ ప్రహరీని నిర్మించగా గత రెవెన్యూ అధికారులు కూల్చేశారు. ప్రస్తుతం కొందరు రెవెన్యూ అధికారులు బదిలీ కావడంతో ఆ విద్యా సంస్థ యాజమాన్యం తిరిగి ప్రహారీ నిర్మాణం మొదలు పెట్టారు. పీటిపై రెవెన్యూ ఉన్నతాధికారులు దృష్టి సారించి ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అప్పికొండ అప్పలనాయుడుకు కోరాడ బృందం నివాళి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి అప్పి కొండ ఏధిలో అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన అప్పికొండ అప్పలనాయుడును భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు రెండు రోజుల క్రితం పరామర్శించడానికి వెళ్లగా వారితో అప్పికొండ అప్పలనాయుడు తన చివరి కోరిక అంటూ తాను వైసీపీలో చేరి చాలా పెద్ద తప్పు చేశానని దానికి పరిహారం చేసుకోవడానికి తన చివరి కోరికగ మరణించాక తెలుగుదేశం పార్టీ జెండా కప్పి అంతిమయాత్ర చేయాలని కోరడం జరిగింది. దురదృష్టవశాత్తు నిన్న సాయంత్రం ఆయన అకాల మరణం చెందారు. ఆయన కోరిక మేరకు తెలుగుదేశం పార్టీ జెండా కప్పి అంతిమ సంస్కారాలకి ఊరేగింపుగా తీసుకు వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది.

వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డి ఏ ఎన్ రాజు, మూడో డివిజన్ జనరల్ సెక్రెటరీ నరేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంటపల్లి యోగేశ్వరరావు, యూత్ ప్రెసిడెంట్ కనకల అప్పలనాయుడు మూడో డివిజన్ ఉపాధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్, కామేష్ మరియు నియోజకవర్గ నాయకులు అప్పలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

తెలుగు సినిమా ఇతర భాషలతో పోటీ పడాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగు సినిమా ఇతర భాషల్లో సినిమాలతో పోటీ పడే విధంగా చిత్రాలను నిర్మించాలని ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రముఖ సినిమాటోగ్రాఫర్ డైరెక్టర్ ఎం.వి.రఘు అన్నారు. వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగులో వారానికి కనీసం 10 నుంచి 12 సినిమాలు విడుదల అవుతున్నాయి అందులో ఒకటి రెండు సినిమాలు కూడా ప్రేక్షకాదరణ పొందలేక పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిత్ర దర్శకులు మంచి కథాంశాన్ని ఎంచుకోవడం లోనూ, ఎక్సిక్యూషన్ నిర్మించడంలో ప్రేక్షకులను ఆదరించివిధంగా ముందుకు సాగలేక పోతున్నా రన్నారు. వచ్చిన సినిమాల్లో అనేకం ఇతర భాషల నుంచి డబ్బింగ్ చేసిన సినిమాలు వస్తున్నాయని, అదే సక్సెస్ అవుతానని పేర్కొన్నారు. తెలుగు సినిమా ఎల్లలు దాటి ముందుకు వెళ్ళిన అప్పుడే విజయానికి చేరువ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిలిం సొసైటీ అధ్యక్షులు ప్రొఫెసర్ %భూ% పాల్, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, వైజాగ్ ఫిలిం సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు, రమణ, చిన్నారావు, గాయత్రి, బాల్జి తదితరులు పాల్గొని డైరెక్టర్ రఘు ను సత్కరించారు.

2వ వార్డులో పట్టాలకై గంగారావు విజ్ఞప్తి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 35వ వార్డు బాదిరెడ్డి సూర్యానారాయణ ఏధిలో నివాసముంటున్న పేదలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని తాహసీల్దార్ కార్యాలయం అర్బన్ 2 వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నా ఉద్దేశించి దా? బి.గంగారావు 78వ వార్డు కార్పొరేటర్ గారు మాట్లాడుతూ 35వ వార్డు పరిధిలో బాదిరెడ్డి సూర్యనారాయణ ఏధిలో గత 50-60సం.రాల నుండి నివాసయుంటున్నారు. గతంలో ఇళ్ళ పట్టాలు ఇప్పించాలని ధరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. దీనిపై ప్రభుత్వం వారు పరిశీలించి అందరికీ పట్టాలు యిస్తామని చెప్పి పట్టాల యిచ్చుటకు ప్రతి లబ్ధిదారుడు 1050/- రూ? 'ఇ' సేవలో కట్టించుట జరిగింది. తరువాత 120 మందికి పట్టాలు తయారు చేయడం జరిగింది. మిగిలిన వారందరికీ తరువాత ఇస్తామని చెప్పియున్నారు.

కాని నేటివరకు 120 పట్టాలు ఇవ్వలేదు. మిగిలిన వారికి కూడ పట్టాలు ఇవ్వలేదు. ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయుట జరుగుచున్నది. ఏరికి మాత్రం పట్టాలు ఇవ్వటం లేదు. వీరు అదే ఏరియాలో గత 60సం?రల నుండి మురికివాడలో నివశించుచున్నాం. కావున ప్రభుత్వం వారు బాదిరెడ్డి సూర్యనారాయణ ఏధిలో నివశిస్తున్న మొత్తం 250 కుటుంబాల వారికి పట్టాలు వారం రోజులోగా ఇవ్వాలని లేని పక్షంలో జూలై11వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన హెచ్చరిస్తున్నాము. వెంటనే సమస్యను పరిష్కరించవలసినదిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు సిపిఎం జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, వై.రాజా, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో ఈ ఫ్రూట్స్ తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది..!

వర్షాకాలం.. కూల్.. కూల్ క్లైమెట్‌లో మిర్చీ బజ్జీ, హాట్ హాట్ సమోసా, చాట్ లాగించాలని అనిపిస్తుంది. ఇవి తినే ముందు మనం ఓ విషయం గుర్తుపెట్టుకోవాల్సిందే.. వర్షాకాలం, చల్లని వాతావరణాన్నే కాదు, బోలెడు రోగాలను వెంటబెట్టుకుని వస్తుంది. జలుబు , దగ్గు, జ్వరం, వైరల్ ఫీవర్లు ఈ కాలంలోనే ఎక్కువగా వస్తుంటాయి. ఈ రోగాలను తట్టుకోవాలంటే.. ఇమ్యూనిటీ పెంచుకోవాల్సిందే. వాతావరణం చల్లగా ఉందని బజ్జీలు, సమోసాలు లాగిస్తే.. మరిన్ని రోగాలు కొనితెచ్చుకున్నట్లే. వర్షాకాలంలో ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండాలంటే.. వ్యక్తిగత, పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలి. వీటితో పాటు రోగనిరోధక శక్తిని పెంచుకోవడమూ చాలా ముఖ్యం. వర్షాకాలంలో వచ్చే వ్యాధులలోతో ఫైట్ చేయడానికి.. కొన్ని స్పెషల్ పండ్లు తినాలి.

నేరేడు పండు.. నల్లగా నిగనిగలాడే నేరేడు పండు ఈ వర్షాకాలంలో ఎక్కువగా దొరుకుతాయి. మీ ఇమ్యూనిటీ పెంచుకోవడానికి, నేరేడు పండ్లు బెస్ట్ ఆప్షన్. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఐరన్, ఫోలేట్, పొటాషియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు నేరేడు పండ్లు తీసుకోవడం మంచిది. నేరేడు పండులో విటమిన్ ఏ, సీ పుష్కలంగా ఉంటాయి. ఇందులోని విటమిన్ 'సి' చర్మ ఆరోగ్యానికి, సౌందర్యానికి ఎంతో సహకరిస్తుంది. అజీర్తి, అతిసారం సమస్యల నుంచి నేరేడు పండు గట్టెక్కిస్తుంది. నేరేడు పండు రసం తాగడం వల్ల అల్సర్ దరిచేరదు. ఇవి తింటే.. నీటి వల్ల కలిగే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి.

యాపిల్.. వర్షాకాలంలో జీవక్రియల రేటు కాస్త నిధానంగా ఉంటుంది. వర్షాకాలంలో రోజుకో యాపిల్ తింటే శరీరం చురుగ్గా తయారవుతుంది. యాపిల్‌లో ఫైబర్, విటమిన్ సీ, కె, కాపర్, పొటాషియం పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. యాపిల్‌లో ఉండే విటమిన్ సీ ఇమ్యూనిటీని పెంచుతుంది. మలబద్ధకం, అతిసారం సమస్యతో ఇబ్బందిపడేవారు యాపిల్ తీసుకుంటే మంచిది.

దానిమ్మ.. ఈ సీజన్‌లో దానిమ్మ ఎక్కువగా దొరుకుతుంది. ఇమ్యూనిటీ పెంచడంలో దానిమ్మ కీలక పాత్ర పోషిస్తుంది. దానిమ్మ గింజల్లో ఉండే ఔషధ గుణాలు అంటువ్యాధులను తట్టుకునేలా శరీరానికి రోగనిరోధక శక్తిని అందిస్తాయి. రోజూ దానిమ్మి తింటే.. అతిసారం, గుండెజబ్బులు, రక్తహీనత, రక్తపోటు వంటి సమస్యలు తగ్గుతాయి. దానిమ్మ గింజలలో విటమిన్ బీ, సీ,కే, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ రసంలో గ్రీన్ టీ కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయని అధ్యయనాల్లో తేలింది. దానిమ్మ రసం ముఖ్యంగా పాలిఫెనాల్స్ యాంటీ ఆక్సిడెంట్లు, ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతుంది.

అల్‌బుకర : ఆల్‌బుకర పండ్లు ఈ సీజన్‌లో మాత్రమే దొరుకుతాయి. ఎర్రగా నిగనిగ లాడుతూ మార్కెట్‌లో నండి చేస్తాయి. పుల్లపుల్లగా తినడానికి టేస్టీగా ఉంటాయి. అల్‌బుకర పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ సీజన్‌లో ఎక్కువగా ఇబ్బంది పెట్టే జలుబు సమస్య తగుతుంది. రోజూ అల్‌బుకర పండ్లు తింటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. హైపర్‌టెన్షన్‌తో బాధపడేవారు రోజూ 3 లేదా 4 పండ్లు తింటే సమస్య కంట్రోల్‌లో ఉంటుంది.

బొప్పాయి.. బొప్పాయి రోగనిరోధక శక్తిని పెంచడంలో విశేషంగా తోడ్పడుతుంది. ఇందులో విటమిన్ సీ అధికంగా ఉంటుంది. వర్షాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలకు ఇది చెక్ పెడుతుంది. ఇందులో పీచు ఎక్కువగా ఉంటుంది. బొప్పాయి తింటే జీర్ణవ్యవస్థకు మేలు జరుగుతుంది.

ముప్పై దాటిన తర్వాత.. ఈ రక్త పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలి..?

మనం సాధారణంగా అనారోగ్యంగా ఉన్నప్పుడే.. రక్తపరీక్షలు చేయించుకుంటాం. చాలామంది డాక్టర్ చెబితేనే పరీక్షలు చేయించుకోవాలనే భావనలో ఉంటారు. ఇలా ఆలోచిస్తుంటే.. మీరు పొరపాటు చేస్తున్నట్లే. ఆరోగ్యంగా ఉంటే బ్లడ్ టెస్ట్ చేయించుకోవడం ఎందుకు అని ఆలోచిస్తున్నారా.. రక్తం శరీరంలోని అన్ని భాగాలకు వెళ్తుంది. దీన్ని టెస్ట్ చేయడం వల్ల, శరీరంలో జరిగే ప్రతి చిన్న, పెద్ద విషయాన్ని గుర్తించవచ్చు. అన్ని అవయవాలు సరిగ్గా పని చేస్తున్నా, ఆరోగ్యంగా ఉన్నా.. బ్లడ్ టెస్ట్ చేయించుకోవడం వల్ల, చాలా రకాల ఇన్ఫెక్షన్లు, కొన్ని వ్యాధులను సకాలంలో గుర్తించవచ్చు.

ముప్పై నుంచి యాభై సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఒక్కరూ బ్లడ్ చేయించుకోవాలని ప్రముఖ పోషకాహార నిపుణురాలు నికితా తన్వర్ సూచించారు. ఈ వయసు వారు చేయించుకోవాల్సిన రక్త పరీక్షల లిస్టును ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్నారు. ఏడాదికి ఒకసారైనా బ్లడ్ టెస్ట్ చేయించుకోవడం మంచిదని సూచించారు. స్క్రీనింగ్ టెస్ట్‌ల ద్వారా వ్యాధి లక్షణాలు కనిపించకముందే గుర్తించవచ్చని నికితా అన్నారు. బ్లడ్ టెస్ట్ వల్ల.. ప్రమాదకర, అత్యంత ప్రమాదక వ్యాధులకు సకాలంలో చికిత్స తీసుకోవచ్చని చెప్పారు.

సీబీసీ.. మీ ఓవర్ ఆల్ హెల్త్ అంచనా వేయడానికి కంప్లీట్ బ్లడ్ కౌంట్ టెస్ట్ (%జడీజ%) చాలా అవసరం. రక్తహీనత, ఇన్ఫెక్షన్, లుకేమియా వంటి సమస్యలను గుర్తించడానికి సీబీసీ సహాయపడుతుంది. దీనిలో ఎర్ర రక్త కణాలను కొలుస్తారు. ఇవి, శరీరంలో అన్ని భాగాలకు అక్సిజన్ అందించడానికి అవసరం.

హార్మోన్ ప్యానెల్.. హార్మోన్ ప్యానెల్ పరీక్ష శరీరంలోని హార్మోన్ల అసమతుల్యతను ఖచ్చితంగా గుర్తిస్తుంది. హార్మోన్‌చెక్ రక్త పరీక్ష ప్యానెల్‌లలో ఈస్ట్రోజెన్, టాటల్, ప్రొజెస్టెరాన్, టెస్టోస్టెరాన్, సీరం, ఫాలికల్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (%ఖీూ%), లూటినైజింగ్ హార్మోన్ (%ూ%), థైరాక్సిన్ (%%4), ఫ్రీ, డైరెక్ట్ సీరం ఉంటాయి.

విటమిన్ డి : శరీరానికి కావాల్సిన డి విటమిన్ ఎండ నుంచే వస్తుంది. ఈ రోజుల్లో ఎండలో తిరగడమూ తగ్గిపోయింది. దీని కారణంగా చాలా మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. దీని లోపం ప్రారంభంలో పెద్దగా తెలీదు. కానీ పోనుపోనూ కీళ్లనొప్పులు, నడుం నొప్పి, అలసిపోవడం, డిప్రెషన్, నిద్రలేమి వంటి సమస్యలొస్తాయి. బరువు పెరగడం, విటమిన్ లోపం, ఇమ్యూనిటీ, ఎముకల బలం తగ్గడానికి కారణమవుతుంది. విటమిన్ డి పరీక్ష చేయించుకుని, లోపం ఉంటే డాక్టర్ సలహాతో సప్లిమెంట్స్ వాడటం మంచిది.

HBA1C : ఈ పరీక్ష సహాయంతో, గత రెండు, మూడు నెలల పాటు ఉన్న సగటు రక్తంలో చక్కెర స్థాయిలను గుర్తించవచ్చు. ఈ టెస్ట్‌తో టైప్ 1, టైప్ 2 డయాబెటిస్ రాకుండా జాగ్రత్తపడవచ్చు.

లిపిడ్ ప్యానెల్.. కొలెస్ట్రాల్ పరీక్షను లిపిడ్ ప్యానెల్, ప్రొఫైల్ అని కూడా అంటారు. రక్తంలో కొలెస్ట్రాల్ ఎక్కువైతే.. ఇవి రక్తనాళాల గోడలను దెబ్బతీసి పూడికలు ఏర్పడేలా చేస్తాయి. అధిక కొలెస్ట్రాల్ వల్ల గుండె పోటు, స్ట్రోక్, పెరిఫెరల్ అర్టరీ , హైపర్‌టెన్షన్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ సమస్యలకు దూరంగా ఉండాలంటే.. లిపిడ్ ప్యానల్ టెస్ట్ చేయించుకోవడం మంచిది. శరీరంలో కొలెస్ట్రాల్ లెవల్ తెలుసుకుని.. కంట్రోల్ చేసుకునే అవకాశం ఉంది.

ఫాస్టింగ్ ఇన్సులిన్.. ఉపవాసం ఇన్సులిన్ టెస్ట్ వల్ల.. 8 గంటల ఉపవాసం తర్వాత రక్తంలో ఇన్సులిన్ స్థాయిని తెలుసుకోవచ్చు. ఇన్సులిన్‌ను ప్యాంక్రియాస్ విడుదల చేస్తుంది. ఇన్సులిన్ హార్మోన్ చక్కెర నిల్వలను నియంత్రించడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. ఇన్సులిన్ తగినంత ఉత్పత్తి కాకపోయినా, సమర్థంగా పనిచేయకపోయినా రక్తంలో గ్లూకోజు స్థాయిలు పెరిగిపోతాయి. డయాబెటిస్‌కు మూలం ఇదే. ఫాస్టింగ్ ఇన్సులిన్ టెస్ట్ వల్ల.. రక్తంలో ఇన్సులిన్ స్థాయిలు తెలుసుకోవచ్చు.

థైరాయిడ్.. ఈ రోజుల్లో చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో థైరాయిడ్ కార్యకలాపాలను ట్రాక్ చేయడానికి ఈ పరీక్ష అవసరం. ఇది జీవక్రియ పనితీరు, ఆటో ఇమ్యూన్ డిజార్డర్‌ను పర్యవేక్షించడంలో సహాయ పడుతుంది. శరీరంలో హార్మోన్లను ఉత్పత్తి చేసే థైరాయిడ్ గ్రంథి పనితీరు దెబ్బతింటే హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. తద్వారా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి.

దోసకాయను తొక్కతో ఎందుకు తినకూడదు?... అలా తింటే ఏమవుతుంది?

దోసకాయ పుష్టికరమైనదనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. అయితే దోసకాయలో చర్మాన్ని తీసేసి తినడం చాలా మందికి అలవాటు. దోసకాయ తోట నుండి చేతికో సేకరించబడింది, అనేక ప్రాంతాల గుండా వెళ్లి మార్కెట్‌కు చేరుకుంటుంది.

దీన్ని అలాగే తింటే ఆరోగ్యమా? ప్రశ్న సరైనదే! కేవలం కడగడం మరియు తినడం సురక్షితం కాదుబీ అయితే దోసకాయలను చర్మం తీయకుండా తినడం వల్ల శరీరానికి అందాల్సిన ముఖ్యమైన పోషకాలను కోల్పోతాం.

ఫైబర్ రెండు రకాలు - కరిగే మరియు కరగనిది. దోసకాయ తొక్కలో కరగని ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణవ్యవస్థ గుండా వెళుతున్నప్పుడు, ఇది వ్యర్థాలను పోగుచేసి దానిని శుభ్రపరుస్తుంది. జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి సహాయపడుతుంది. తద్వారా మలబద్ధకం సమస్య దూరమవుతుంది. రోజు 25 గ్రాముల డైటరీ ఫైబర్ తీసుకోవడం ఆరోగ్యకరం. పురుషులకు 38 గ్రాములు. దోసకాయ గుజ్జులో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. శరీరానికి అత్యంత ప్రయోజనకరమైన పోషకం మలబద్ధకాన్ని నివారిస్తుంది.

విటమిన్ కె రక్తం గడ్డకట్టడంలో సహాయపడే విటమిన్ కె దోసకాయ తొక్కలో ఉంటుంది. ఒక కప్పు పొట్టు తీయని దోసకాయ ముక్కల్లో 49 మైక్రోగ్రాముల విటమిన్ కె ఉంటుంది. అంటే దోసకాయ తొక్క తీస్తే 9 మైక్రోగ్రాములకు తగ్గుతుంది.

తక్కువ కేలరీ 'దోసకాయ ఎక్కువగా తినడం' గురించి మీరు ఎప్పుడూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దోసకాయ ముక్కల్లో కేలరీలు తక్కువగా ఉంటాయి. పొట్టు తీయని దోసకాయ ముక్కల్లో 1 లేదా 2 కేలరీలు మాత్రమే ఉంటాయి. కాబట్టి మధ్యాహ్నం, తొక్క లేని దోసకాయను ముక్కలుగా చేసి, ధైర్యంగా తినండి మరియు పునరుజ్జీవనం పొందండి.

బీటా కారోటిన్ బీటా-కెరోటిన్ విటమిన్ '%ూ%' యొక్క ఒక రూపం. దోసకాయలలో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఈ పోషకం కళ్లకు మేలు చేస్తుంది. విటమిన్ ఎ అనేక రూపాల్లో లభిస్తుంది. దోసకాయ తొక్కలో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. మహిళలు 2,310 %×ఖ% (ఇంటర్నేషనల్ న్యూట్రిషనల్ ఇండెక్స్) మరియు పురుషులు 3,000 %×ఖ% విటమిన్ '%ూ%' తీసుకోవాలి. కేవలం ఒక కప్పు తీయని దోసకాయ ముక్కలలో 55 %×ఖ% విటమిన్ %ూ% ఉంటుందిబీ అందులో సగం బీటా కెరోటిన్. కాబట్టి, దోసకాయను బాగా కడగాలిబీ కానీ తొక్కను విస్మరించవద్దు, కానీ దానిని కత్తితింది తొక్కతో తినండిబీ అది ప్రయోజనకరంగా ఉంటుంది.

ఉల్లి, వెల్లుల్లి పొట్టుతో ప్రయోజనాలు

భారతీయులు ఉల్లి, వెల్లుల్లి ప్రతి వంటకంలో వినియోగిస్తారు. ఇది ఆహార రుచిని పెంచడమే కాకుండా శరీరానికి చాలా రకాల పోషక విలువలను అందిస్తుంది. ప్రస్తుతం చాలా మంది కూరలను వండుకునే క్రమంలో ఉల్లి, వెల్లుల్లి పొట్టును తొలచివేస్తూ ఉంటారు. ఎందుకంటే వీటిలో కూడా చాలా పోషకాలుంటాయని తెలియక..! దీనిని తీసేస్తున్నారు. అయితే ఈ పొట్టును తినడం వల్ల శరీరానికి 3 రకాల ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు తెలుపుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

మూడు రకాల ప్రయోజనాలు ఇవే..!

ఉల్లిపాయ, వెల్లుల్లి తొక్కలు జుట్టు అందాన్నిపెంచడాని తోడ్పడతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

1. జుట్టు కోసం: ఉల్లిపాయ జుట్టుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో ఉండే సల్ఫర్ జుట్టును మెరిసేలా చేస్తుంది. అంతేకాకుండా జుట్టును కుదుళ్ల నుంచి బలోపేతం చేస్తుంది. దీని కోసం.. ఉల్లిపాయ తొక్కలను నీటిలో మరిగించి, నీటిని చల్లబరిచి, జుట్టుకు పాంపూ చేసిన తర్వాత ఈ నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే త్వరలోనే మంచి లాభాలు పొందుతారు.

2. ఆహారాన్ని రుచిగా చేస్తుంది: వెల్లుల్లిని ఆహారం వండే క్రమంలో వినియోగించడం వల్ల ఆహారం రుచి పెరుగుతుంది. అంతేకాకుండా వీటిని అతిగా వినియోగించడం వల్ల రుచి మొత్తం మారిపోయే అవకాశాలు కూడా ఉన్నాయి. అయితే ఉల్లిపాయ-వెల్లుల్లి తొక్కలను వేయించి పొడి చేసుకుని ఆహారం చేసే క్రమంలో వేసుకుంటే ఆహారం మరింత రుచిగా మారుతుంది.

3. దురదకు ప్రభావంతంగా పని చేస్తుంది: పాదాల మధ్య దురద ఒక సమస్య. అయితే ఈ సమస్య నుంచి విముక్తి పొందడానికి ఉల్లిపాయ-వెల్లుల్లిని ఉపయోగించవచ్చని నిపుణులు తెలుపుతున్నారు. ఉల్లిపాయలు, వెల్లుల్లిని తొక్కలో నీటిలో వేసి మరిగించి, ఆ నీటిలో పాదాలను ఉంచండి.

రుచికరమైన కొబ్బరి అన్నం

మనలో చాలా మంది టమాటో రైస్, లెమన్ రైస్, చింతపండు రైస్ మరియు కొబ్బరి రైస్ వంటి వెరైటీ రైస్ తినడానికి ఇష్టపడతారు.

ఈ కొబ్బరి అన్నం స్నేహర్లకు కూడా సరిపోయేలా చేయడం సులభం. అదనంగా, ఇది పిల్లలు ఇష్టపడే విషయం.

అవసరమైనవి: బియ్యం - 1 కప్పు. కొబ్బరి తురుము - 1/4 కప్పు

ఉప్పు - రుచికి సరిపడా, కొబ్బరి నూనె - 1 టేబుల్ స్పూన్, ఆవాలు - 1/2 tsp

పప్పు - 1 టేబుల్ స్పూన్ లి జీలకర్ర - 1/2 tsp, పచ్చిమిర్చి - 1, మిరపకాయ - 1, కరివేపాకు - కొద్దిగా, జీడిపప్పు - 1 టేబుల్ స్పూన్

రెసిపీ: ముందుగా స్టౌ మీద పాన్ పెట్టి అందులో నూనె పోసి వేడయ్యాక ఆవాలు, శెనగపప్పు వేసి తాలింపు వేయాలి. తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి వేసి 2 నిమిషాలు వేయించాలి. తర్వాత జీడిపప్పు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించి, కొబ్బరి తురుము వేసి 2 నిమిషాలు తక్కువ వేడి మీద వేయించాలి. తర్వాత అన్నం వేసి, రుచికి సరిపడా ఉప్పు చల్లి బాగా గిలకొట్టుకుంటే రుచికరమైన కొబ్బరి అన్నం సిద్ధం.

వీటిని తింటే ఊపిరితిత్తులకి చాలా మంచిదట

నీరు.. నీరు ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే అన్ని శరీర భాగాల కంటే ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మరీ మంచిది. దీని వల్ల ఊపిరితిత్తులు హైడ్రేటెడ్‌గా ఉంటాయి. ఈ కారణంగా వాటి పనితీరు కూడా బాగుంటుంది. అందుకే ఊపిరితిత్తులు బాగుండాలం టే నీటిని ఎక్కువగా తీసుకోవడం మంచిది.

దానిమ్మ.. చూడ్డానికి ఎర్రగా నోరూరించే దానిమ్మ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులోని ప్రత్యేక గుణాలు ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్, శ్వాసకోశ పరిస్థితులను దూరం చేస్తుంది. కాబట్టి.. ఇది ఊపిరితిత్తులకి మంచిదని చెబుతారు.

ఆపిల్స్.. రోజుకో ఆపిల్ తింటే డాక్టర్ దగ్గరికి వెళ్లాల్సిన అవసరం లేదంటారు. ఇందులోని గుణాలు అంత మంచివి మరి. అవే కాకుండా వీటిని రోజూ తినడం వల్ల ఊపిరితిత్తులకి వచ్చే క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ అనే వ్యాధి రిస్క్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.

అల్లం.. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది ఆస్తమా ఉన్నవారికి చాలా మంచిది. అల్లం తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులకి హాని చేసే శ్లేష్మం బయటికి వెళ్ళిపోతుంది. దీని వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యం బాగుంటుంది.

పసుపు.. కర్క్యూమిన్ అనే కాంపౌండ్‌ని కలిగి ఉండే పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా అధికంగానే ఉంటాయి. దీనిని రెగుల్లర్‌గా మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల ఊపిరితిత్తులకి వచ్చే సమస్యలు తగ్గుముఖం పడతాయి.

గుమ్మడి.. బీటా కెరాటిన్, లుటిన్, జెయాక్సంతిన్ ఎక్కువగా ఉండే గుమ్మడిలో యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యానికి చాలా మంచిది.

వెల్లుల్లి.. వెల్లుల్లిలో అల్లిసిన్ ఉంటుంది. వీటిని డైట్‌లో చేర్చుకోవడంలో ఊపిరితిత్తుల్లో సమస్యలు దూరమై ఊపిరి తీసుకోవడం సులభం అవుతుంది. ఇది ఆస్తమా రాకుండా పనిచేసే మెడిసిన్‌లాంటిది. సో... వీటిని కూడా మీ డైట్‌లో చేర్చుకోవడం మంచిది.

బెల్ పెప్పర్స్.. బెల్ పెప్పర్స్.. క్యాప్సికమ్ అని పిలిచే ఈ కూరగాయల్లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇవి ఊపిరితిత్తులకి హాని చేసే కారకాలతో పోరాడుతుంది. ఆకుపచ్చ, పసుపు, ఎరుపు రంగుల్లో దొరికే క్యాప్సికమ్‌లో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి లంగ్ కాన్సర్ రిస్క్‌ని దూరం చేస్తుంది.

జాగ్రత్తలు.. అదే విధంగా, ఊపిరితిత్తులు శరీరానికి ఊపిరిని అందిస్తాయి. వీటిని కాపాడుకోవడం మన బాధ్యత. అందుకే తగిన విధంగా జాగ్రత్తలు తీసుకుని ఎప్పటికప్పుడు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాల్సిందే.

నేరేడు పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగాచ్చా..

కొన్ని రకాల ఆహార పదార్థాలు, పండ్లు తిన్న తర్వాత వెంటనే నీళ్లు తాగడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అందులో అల్ల నేరేడు పండ్లు కూడా ఒకటి. అల్ల నేరేడు పండ్లలో ప్రోటీన్, ఫైబర్, యాంటీ యాక్సిడెంట్స్, కాల్షియం, ఐరన్, పాస్పరస్, పొటాషియం, మాంగనీస్, విటమిన్ సీ, బీ6 పుష్కలంగా ఉంటాయి. అయితే నేరేడు పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగితే ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

నేరేడు పండ్లు తిని నీళ్లు తాగవచ్చా.. :

నేరేడు పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగితే ఆరోగ్యం పాడవుతుందని కొందరు చెబితే.. అలా ఏమీ ఉండదని మరికొందరు చెబుతుంటారు. కానీ వాస్తవానికి నేరేడు పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగితే ఆరోగ్యం పాడవుతుందని నిపుణులు చెబుతున్నారు. నేరేడు పండ్లు తిన్న వెంటనే నీళు ్ల తాగితే డయేరియా, అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు.

నేరేడు పండ్లతో కలిగే ప్రయోజనాలు :

బరువు తగ్గాలనుకునేవారు నేరేడు పండ్లు తీసుకుంటే మంచిది. నేరేడు పండ్లు జీర్ణక్రియను ఉత్తేజితం చేయడంతోపాటు బరువు తగ్గడంలో దోహదపడుతాయి. రక్తపోటును నియంత్రిస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది వరమనే చెప్పాలి. నేరేడు పండ్లు తినడం ద్వారా రక్తంలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. కాబట్టి ఈ సీజన్‌లో దొరికే నేరేడు పండ్లు తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

కుళాయిల కోసం విజ్ఞప్తి

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): రాపర్తి వెళ్లే మార్గంలో ఆనుకుని ఉన్న ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు కుళాయి కనెక్షన్లు డ్రైనేజి రోడ్లు ఏర్పాటు చేయాలని పిఠాపురం మున్సిపల్ కార్యాలయం లో స్పందన. అధికారులకు. 30 వ వార్డు ఒకటో వార్డు ప్రజలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మణి. రాము. మంగా . మాట్లాడాతూ. సుమారు 20 సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్న మాకు కుళాయి కూడా కలెక్షన్లు లేవని వర్షం వస్తే పాలానికి నీరు పోయే విధంగా డ్రైనేజ్ సౌకర్యం కల్పించాలని అధికారులకు చాలాసార్లు విన్నవించడం జరిగింది అని అన్నారు ఈ రోజు నా స్పందన కార్యక్రమంలో సమస్య లతో కూడుకున్న వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని తెలియజేస్తూ తక్షణం మా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు కోనేటి .రాజు.. ఐద్వా సంఘం నాయకులు.కోరంగి పద్మ.బచ్చు.మణి. శైలు.అరుణ కుమారి.రాజ్యలక్ష్మి రాఘవమ్మా. శ్రీను. సుబ్బారావు.లక్ష్మి, సత్యవతి. మోరుకుత్తి .సింహాచలం. తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల శాఖ ఎడి గా రాజశేఖర్

పార్వతీపురం: జిల్లా భూగర్భ జలాల శాఖ సహాయ సంచాలకులుగా రాజశేఖర్ రెడ్డి నియమితులు అయ్యారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ నిశాంత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలసారు. జిల్లాలో భూగర్భ జలాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

బీజేవైఎం హుకుంపేట మండల నూతన కార్యవర్గం నియామకం

పాడేరు, (విశాఖ సమాచారమ్): హుకుంపేట మండల బీజేపీ యువ మోర్చా నూతన కమిటీ నియామకం చేసినట్టు బీజేపీ మండల అధ్యక్షుడు పంతాల గానన్న ఒక ప్రకటన లో తెలిపారు .మంగళవారం హుకుంపేట మండలం లో బీజేపీ మండల అధ్యక్షులు వంతల గానన్న ఆధ్వర్యంలో (బీజేవైఎం)భారతీయ జనతా యువ మోర్చా హుకుంపేట మండల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.బీజేవైఎం మండల అధ్యక్షులు గా గేమ్మిలి కొండబాబు, ఉపాధ్యక్షులుగా బొనంగి అశోక్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సోవ్వేరి సుధాకర్,నియమితులు అయ్యారు.వీరితో మండల కార్యవర్గాన్ని నియమించడం జరిగింది,మండలం లోని యువత యొక్క సమస్యలపై పోరాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు గారు నూతన కార్యవర్గానికి చెప్పడం జరిగింది, ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రకటన పట్ల నూతన కమిటీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు మాట్లాడుతూ తమకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, జిల్లా నాయకులు అధ్యక్షులు లకే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, జిల్లా నాయకులు జన్ని చిన్న తల్లి, సత్తి బాబు, దేవన్ రాజు ,మండల అధ్యక్షుడు గానన్న లకు. తదితరులుకు నూతన కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా లయన్స్ డిస్ట్రిక్ట్ అవార్డ్స్ నైట్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ లయన్స్ గౌరవాన్ని పెంచే విధంగా లయన్ డిస్ట్రిక్ట్ 316బి గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు కృషి చేసారని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ల బృందంతో పాటు మల్లిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ శేఠ్ అనిల్‌కుమార్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వి. సూర్యనారాయణ, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్ కుమార్‌లు ఘనంగా కీర్తించారు. స్థానిక దంటు కళాక్షేత్రంలో జరిగిన లయన్ డిస్ట్రిక్ట్ అవార్డ్స్ నైట్ సమావేశంలో పిడిజిలు డా॥ శివప్రసాద్, బి.వి.ఎన్. రెడ్డి, కోమారి రంగారావు, డా॥ బాదం బాలకృష్ణ, డా॥ గోలి శ్రీరాములు, లింగమల్లు కృష్ణమూర్తి, దాసరి తిరుమలరావు, గ్రంథి వేంకటేశ్వరరావు, డా॥ పి.ఎన్. శర్మ ప్రభృతులు ప్రసంగిస్తూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు చేసిన సేవా కార్యక్రమాలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న 64 లయన్స్ క్లబ్‌లు మరియు పన్నెండు లియో క్లబ్‌ల సభ్యుల బృందాన్ని భాగస్వామ్యం చేస్తూ నిర్వహించిన అనేక సేవా ప్రాజెక్టుల ఫలితాన్ని సమాజానికి అందించడంలో అంకితమయ్యారని కొనియాడారు. నూతనంగా పదకొండు లయన్స్ క్లబ్‌లు ఏర్పాటు చేయడమేకాక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ 316బి మల్లిపుల్ డిస్ట్రిక్ట్‌లో ద్వితీయ స్థానంలో నిలబెట్టారని, సేవా కార్యక్రమాలు నిర్వహించి సభ్యులలో నూతనోత్సాహాన్ని నింపడంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ముంజులూరి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా లయన్స్ మల్లిపుల్‌లో (ఆంధ్రా) ఆగస్ట్రానంలో డిస్ట్రిక్ట్‌ని నిలబెట్టారని పిడిజిలు కొనియాడారు. 2021-22 డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సేవా సంవత్సరం చివరి రోజు వరకు అనేక కార్యక్రమాల నిర్వహణతో పాటు క్లబ్‌లను భాగస్వామ్యం చేయడంలో ముంజులూరి చూపిన శ్రద్ధ మార్గదర్శకంగా ఉందని అభినందించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా అనుకున్న లక్ష్యాలను సాధించడమేకాక లయనిజానికి కొత్త ఉత్సాహాన్ని నింపిన ముంజులూరి విశ్వేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించి నిలువెత్తు వేంకన్న విగ్రహాన్ని ఆధ్యాత్మిక జ్ఞాపిక మరియు సన్మానపత్రాన్ని అందజేసారు.

లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ తనకు జరిగిన సన్మానానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ నా పేరెంట్ క్లబ్ అయిన లయన్స్ ఎలైట్ అధ్యక్షులతో ఈ భారీ సన్మానం నిర్వహించడమేకాక పిడిజిలు అందర్నీ భాగస్వామ్యం చేయడం తనకెంతో ఆనందాన్ని కలుగుజేసిందని చెప్పారు. ఇటీవల లయన్స్ ఇంటర్నేషనల్ విజ్ఞప్తి మేరకు శ్రీలంకకు వైద్య సేవల నిమిత్తం లక్ష రూపాయల నగదును అందజేసామని చెప్పారు. అరుణాచలం పుణ్యక్షేత్రంలో లయన్స్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జ్ఞాపకార్థం జయంతి మరియు వర్ధంతి రోజులలో అన్నదాన కార్యక్రమం నిర్వహణ నిమిత్తం లక్ష రూపాయలను వారాంగా అందజేసామని, ప్రతి సంవత్సరం ఈ సేవా కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారన్నారు. జిల్లాలో అన్ని క్లబ్‌లు సేవా కార్యక్రమాల నిర్వహణలో పోటీపడ్డాయని, అందరికీ అవార్డులతో సత్కరించుకునే భాగ్యం కలిగిందన్నారు. ఈ అవార్డ్ ఫంక్షన్‌కు అధిక సంఖ్యలో లయన్స్ సభ్యులు రావడం ప్రోత్సాహకరంగా ఉందని ప్రస్తావించారు.

బెస్ట్ క్లబ్ అధ్యక్షులుగా లయన్స్ క్లబ్ గొల్లల మామిడాడ అధ్యక్షులు ఆర్. నాగేశ్వరరావు, బెస్ట్ క్లబ్ సెక్రటరిగా లయన్స్ క్లబ్ కాకినాడ కార్యదర్శి పి. వేంకట సుబ్బారావు, బెస్ట్ ట్రెజరర్‌గా లయన్స్ క్లబ్ రాజమండ్రి కోశాధికారి వై. ప్రభాకరరావు, బెస్ట్ క్లబ్ ఇన్ డిస్ట్రిక్ట్‌గా లయన్స్ క్లబ్ రాజమండ్రి, బెస్ట్ జోన్ చైర్‌పర్సన్‌గా లయన్స్ క్లబ్ కాకినాడ మైత్రికి చెందిన పి.వి. రాజేశ్వరి, బెస్ట్ రీజియన్ చైర్‌పర్సన్‌గా లయన్స్ ఎలైట్ క్లబ్ పూర్వాధ్యక్షులు బడే గోవిందరావు, లయన్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్ అవార్డుకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఠాళ్ళరేవుకు చెందిన ఎన్. సూర్యనారాయణ రాజు (ఎన్‌వీడ్)లకు అవార్డ్‌లను అందజేసి సత్కరించారు. లయన్ డిస్ట్రిక్ట్ బెస్ట్ సపోర్టర్స్ టీమ్‌లో బి.వి. కిషోర్‌కుమార్, బి. శ్రీవాణి, ఎస్. వేంకటేశ్వరరావు, ఎస్. చైతన్య, మండలిక వేంకటశాస్త్రి, రంగాభట్ల శ్రీనివాసరావులను ప్రత్యేక అవార్డ్‌లతో సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధురిమ ఆర్కెస్ట్రావారు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

విద్యా కిట్లు పంపిణీ చేసిన కలెక్టర్ నిశాంత్

పార్వతీపురం: ఇష్టంతో చదివితే విజయం మీదేనని జిల్లా కలెక్టర్ నిశాంత్ అన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ కార్యక్రమం పార్వతీపురం మండలం పెద బొండపల్లి పాఠశాలలో మంగళ వారం విద్యా శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇష్టంతో చదువాలని అప్పుడు పేదరికం, ఆకలి అనే ఏది ఆటంకంగా నిలువలేవన్నారు. శ్రమ నీ ఆయుధం కావాలని... అప్పుడు విజయం నీ వెన్నంటి నిలుస్తుందని చెప్పారు. విద్యార్థులు ఆకాశమే హద్దుగా ఉన్నత లక్ష్యాలే ఉండాలని పేర్కొన్నారు. ఆశయాలు ఉండాలి... వాటిని సాధించాలని స్ఫురణ కల్పించారు. చదువుతో కుటుంబ సామాజిక, ఆర్థిక పెూదా మారుతుందని ఆయన అన్నారు. పేదరికం నుండి బయట పడాలంటే చదువు ద్వారా సాధ్యం అవుతుందని ఆయన పేర్కొన్నారు. చదువులో విజ్ఞానం, సామాజిక స్పృహ కలుగుతుందని ఆయన పేర్కొంటూ పేదరికం చదువుకు ఆటంకం కాకూడదని రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన అందిస్తుందని వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి పోటీతత్వం అలవరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పేద ధనిక తేడా లేకుండా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయాలన్న దిశగా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. అందులో భాగంగా నాడు నేడు పనులు కింద పాఠశాలలో ఆధునికీకరణ, పేద విద్యార్థికి విద్యను అందించే విధంగా అమ్మఒడి పథకం, జగనన్న గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. పాఠశాలలో చదువుతున్న 9, 10 తరగతి విద్యార్థులకు ఇంటర్వ్యూలను సులువుగా ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. గతంలో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కష్ట తరంగా ఉండేదని, కానీ ప్రస్తుతం అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ తోనే సాధ్యమైందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, బృంద చర్చలు అలవరచి ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు బాటలు వేయాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా సుమారు రూ.931 కోట్ల జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేయగా జిల్లాలో విద్యార్థులకు రూ.20 కోట్ల విలువైన కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి దాదాపు రూ.2వేలు విలువైన జగనన్న విద్యా కానుక క్రింద పాఠశాల తెరచిన రోజు నుండే ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 1,03,883 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందించడం జరుగుతుందన్నారు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం క్రింద మూడు జతల బట్టలు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, రెండు జతర సాక్సులు, స్కూల్ బ్యాగ్, బెల్ట్, జత బూట్లు, డిక్షనరీలను పంపిణీ చేయడం జరుగుతుంది. ఇందులో 52,195 మంది బాలురు, 51,668 మంది బాలికలు ఉన్నారని వివరించారు. జగన్ మోహన్ రెడ్డి విప్లవాత్మమైన కార్యక్రమాలను విద్యాభిమానులకి చేపట్టారని తెలిపారు. చదువు ఉన్నప్పుడే విజ్ఞత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ చదవాలని ముఖ్య మంత్రి అమ్మ ఒడి పథకం, విద్యా దీవెన, వసతి దీవెన, కంటి వెలుగు, గోరు ముద్ద, సంపూర్ణ పోషణ అమలు చేస్తున్నారని వివరించారు. పిల్లలను చదివించాలని తల్లులకు అమ్మ ఒడి అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నాడు నేడు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఖర్చు చేశామని తెలిపారు. పాఠశాలల్లో ఆంగ్ల మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదవాలి, ఉన్నత పెూదాలు అందుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. చిన్నారులు చదువుపై దృష్టి నిలపాలని ఆయన కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మండలంలో తొమ్మిది స్కూల్ కాంప్లెక్స్ ల క్రింద 121 పాఠశాలల్లోని 7,496 మంది విద్యార్థులకు, పాలకొండ మండలంలో ఏడు స్కూల్ కాంప్లెక్స్ ల క్రింద 60 పాఠశాలల్లోని 5,822 మంది విద్యార్థులకు, పార్వతీపురం మండలంలో 11 స్కూల్ కాంప్లెక్స్ లో కింద 116 పాఠశాలల్లోని 10,493 మంది విద్యార్థులకు, సాలూరు మండలంలో 12 స్కూల్ కాంప్లెక్స్ ల క్రింద 177 పాఠశాలల్లోని 11,849 మంది విద్యార్థులకు, సీతంపేట మండలంలో 15 స్కూల్ కాంప్లెక్స్ ల క్రింద 163 పాఠశాలల్లోని 10,076 మంది విద్యార్థులకు, సీతానగరం మండలంలో ఆరు స్కూల్ కాంప్లెక్స్ కింద 64 పాఠశాలల్లోని 4,445 మంది విద్యార్థులకు, వీరఘట్టం మండలంలో ఆరు స్కూలు కాంప్లెక్స్ ల క్రింద 62 పాఠశాలల్లోని 5,407 మంది విద్యార్థులకు వెరసి 121 స్కూల్ కాంప్లెక్స్ కింద 1593 పాఠశాలల్లోని 1,03,883 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు అందజేయడం జరిగింది. ఇందులో 52,195 మంది బాలురు, 51,668 మంది బాలికలు ఉన్నారని వివరించారు.

శాసన సభ్యులు అబజంగి జోగారావు మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక చిన్నారులకు వరం అన్నారు. కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు తీసిపోని విధంగా చిన్నారులు తరగతులకు హాజరు కావాలని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సంకల్పం అన్నారు. అందుకే ఎనిమిది వస్తువుల కలయికతో కిట్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బైజు, బూట్లు, బ్యాగుతో సహా అందించడం జరుగుతుందని దానితో పిల్లవాని రూపు రేఖలు మారిపోతుందని అన్నారు. బిడ్డలను చూసి తల్లులు మురిసిపోతున్నారని చెప్పారు.

పాఠశాలలో చదువుతున్న ఆశ్రిని అనే బాలిక మాట్లాడుతూ జగనన్న కానుక కిట్లు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. కాన్వెంట్లకు వెళ్ళే పిల్లలను చూసి బాధ పడే వారమని అయితే ఇప్పుడు సంతోషంగా జగనన్న ఉంచుకున్నారని చెప్పారు. అమ్మ ఒడి వస్తుందని, చదువు ఎలా అని బెంగ లేదని, విద్యా కానుక తో పుస్తకాలు వచ్చాయని, బూట్లు, బైజు లేవనే బాధ లేదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.తవుడు, ఇంచార్జి డీఈఓ పి.బ్రహ్మజి రావు, ఇంచార్జ్ మండల విద్యా శాఖ అధికారి జ.సూరి దేముడు, ఎమ్ ఏ డి ఓ ఎల్.వి.అప్పారావు, ప్రధాన ఉపాధ్యాయులు ఐ.గౌరీ, జగనన్న విద్యా కానుక అధికారి రోజా రమణి, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

చదివే బాధ్యత మీది... చదివించే బాధ్యత సి.యం ది

పార్వతీపురం(సాలూరు): చదివే బాధ్యత విద్యార్థులపై ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర పిలుపునిచ్చారు. చదివించే బాధ్యత ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్నారని దానిని సార్థకం చేసే బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ కార్యక్రమం సాలూరులో మంగళ వారం జరిగింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యా కానుక కిట్లు అందజేయడం జరుగుతుందని ఇది శుభ పరిణామం అని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా సుమారు రూ.931 కోట్ల జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేయగా జిల్లాలో విద్యార్థులకు రూ.20 కోట్ల విలువైన కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి దాదాపు రూ.2వేలు విలువైన జగనన్న విద్యా కానుక క్రింద పాఠశాల తెరచిన రోజు నుండే ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 1,03,883 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందించడం జరుగుతుందన్నారు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం క్రింద మూడు జతల బట్టలు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, రెండు జతర సాక్సులు, స్కూల్ బ్యాగ్, బెల్ట్, జత బూట్లు, డిక్షనరీలను పంపిణీ చేయడం జరుగుతుంది. ఇందులో 52,195 మంది బాలురు, 51,668 మంది బాలికలు ఉన్నారని వివరించారు. జగన్ మోహన్ రెడ్డి విప్లవాత్మమైన కార్యక్రమాలను విద్యాభిమానులకి చేపట్టారని తెలిపారు. చదువు ఉన్నప్పుడే విజ్ఞత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ చదవాలని ముఖ్య మంత్రి అమ్మ ఒడి పథకం, విద్యా దీవెన, వసతి దీవెన, కంటి వెలుగు, గోరు ముద్ద, సంపూర్ణ పోషణ అమలు చేస్తున్నారని వివరించారు. పిల్లలను చదివించాలని తల్లులకు అమ్మ ఒడి అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నాడు నేడు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున ఖర్చు చేశామని తెలిపారు. పాఠశాలల్లో ఆంగ్ల మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదవాలి, ఉన్నత పెూదాలు అందుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. చిన్నారులు చదువుపై దృష్టి నిలపాలని ఆయన కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

శ్రీకాకుళం: ప్రభుత్వ భవన నిర్మాణ విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపడుతున్న ప్రభుత్వ భవన నిర్మాణపు పనులపై మంగళవారం మండల తహశీల్దారులు, ఎం.పి.డి.ఓలు, పంచాయతీ రాజ్ ఇంజినీర్లతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిధుల కొరతతో నిర్మాణాల్లో జాప్యానికి కారణమని భావించి నిధులను మంజూరుచేసామని అన్నారు.

నిధుల సమస్య ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకు రావాలని, నిధుల కొరతను అధిగమించేందుకు శ్రీకాకుళం, టెక్కలి డివిజన్ కు కోటి యాభై లక్షల రూపాయల చొప్పున మూడు కోట్లు రూపాయలను

వడ్డీ నిధుల నుండి విడుదల చేయడం జరిగిందని తెలిపారు. నిధులు విడుదల పిదప కూడా నేటికీ పనులను చేపట్టక పోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ తరఫున చేపడుతున్న భవన నిర్మాణ పనులపై కలెక్టర్ మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీ రాజ్ ఇంజినీర్లు పనుల పురోగతి పై అందించిన నివేదికలు సంతృప్తి కారణంగా లేవని, ఇందుకు ప్రధాన కారణం చేపడుతున్న పనులపై పర్యవేక్షణ లోపమని అన్నారు. భవన నిర్మాణ పనుల అమలుపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి శరవేగంగా నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. నిధులు మంజూరు చేసి మూడురోజులు అయినప్పటికీ ఎటువంటి పనులు ప్రారంభించక పోవడం పట్ల సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యం జరిగితే ఉపేక్షించేది లేదని కలెక్టర్ తెల్పిచెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు భవన నిర్మాణాలపై తరచూ సమీక్షలు నిర్వహించి ప్రగతి పరిశీలిస్తున్నారని అన్నారు. ప్రగతిలో జిల్లా వెనుకబడి ఉందని వెంటనే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శ్రీకాకుళం, టెక్కలి కార్య నిర్వాహక ఇంజినీర్లు టెలీ కాన్ఫరెన్స్ లో రెస్పాన్స్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటాయించిన నిధులతో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, పనుల నిర్వహణకు ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. టెక్కలి డివిజన్ లో చేపట్టిన భవన నిర్మాణ పనులపై మాట్లాడుతూ ఆన్లైన్ లో పూర్తిగా సున్న ప్రగతి ఉండడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన 101 పనులకు సంబంధించి పనుల్లో పురోగతి కనిపించాలని, పనుల నిర్వహణపై కథలు చెప్పడం మాని, పురోగతి చూపించాలని ఆదేశించారు. గత 4 వారాల నుండి బిల్లులు చెల్లింపులు చేయడం జరుగుతుందని, మిగిలిన పనులు కూడా పూర్తి చేసిన వెంటనే బిల్లులు అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ విషయాన్ని డి.ఇలు, ఎ.ఇలు, యం.పి.డి.ఓ లు తహశీల్దార్లు, ఇంజనీరింగ్ సహాయకులు గమనించాలని అన్నారు. గ్రామ సచివాలయాలు , రైతు భరోసా కేంద్రాలు, ఎలిజీ వెల్నెస్ సెంటర్స్ ఎక్కడ భవన నిర్మాణాలు ప్రారంభం కాలేదో, బిలో బేస్మెంట్ భవనాలు ఉన్నయో అన్నింటిపై చర్యలు చేపట్టి, రానున్న రెండు రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. జరుగుతున్న పనులకు సంబంధించి చెల్లింపులు జరుగుతున్నాయని, ఎవ్వరూ ఎటువంటి అపోహలకు గురికావద్దన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఎస్.ఇ పంచాయతీ రాజ్ శాఖ, శ్రీకాకుళం, టెక్కలి ఈ ఈ లు, మండల తహశీల్దారులు, ఎం.పి.డి.ఓలు, పంచాయతీ రాజ్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను తీర్చి దిద్దాలి

పాడేరు, (విశాఖ సమాచారమ్): విద్యార్థులను క్రమ శిక్షణగా తీర్చి దిద్ది ఉన్నత విద్యావంతులుగా, ఉత్తమ పౌరులుగా తయారు చేయాల్సిన భాద్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. మంగళవారం లోచలి పుట్టు గిరిజన సంక్షేమ శాఖ నెంబర్ వన్ పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, పిల్లలను ఉత్తమ పౌరులుగా, విద్యావంతులుగా తీర్చి దిద్దటానికి ప్రభుత్వ కృషి చేస్తోందని వివరించారు. ఇటీవల కోవిడ్ కారణంగా విద్య పై చాలా ప్రభావం పడిందని, విద్య స్థాయి పడిపోయిందని ఆవేదన వ్యక్త పరిచిన కలెక్టర్ ఈ రోజు నుండి ప్రారంభమైన పాఠశాలలకు విద్యార్థులు ప్రతి రోజు శత శాతం హాజరు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతి పేద వారు కూడా పిల్లల్ని చదివించాలనే ఉద్దేశంతో జగనన్న విద్య కనుక కిట్లను పంపిణీ చేస్తోందని తెలిపారు ఇందులో లెఖ్ఖ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, డిక్షనరీతో పాటు బేగ్, రెండు జతల యూనిఫామ్స్,షూస్, రెండు జతల శాక్స్ ఉంటాయన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే పొటీతత్వం అలవరచుకోవాలి అందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. మన బడి నాడు-నేడు క్రింద పాఠశాలలను ఆధునీకరించి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపిన కలెక్టర్ మొదటి విడతలో రూ. 104 కోట్లతో 367 పాఠశాలలు ఆధునీకరించామని. రెండో దశలో 393 పాఠశాలలు ఆధునీకరించనున్నామని వివరించారు. జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 54శాతం ఉందని, అక్షరాస్యత పెరుగుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు. అమ్మ ఒడి పథకం కింద లక్ష మంది వరకు లబ్ధి పొందారని, విద్యార్థుల హాజరు శాతం 75 కు మించి ఉంటే మరికొంతమంది లబ్ధి పొందేవారని తెలిపిన కలెక్టర్ తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండ పాఠశాలకు పంపాలన్నారు. జగనన్న విద్య కానుక కిట్లను అవకతవకలకు తావు లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలనీ, బయో మెట్రిక్ కు సిగ్నల్ సమస్య ఉంటే సచివాలయాలు సహాయం తీసుకోవాలని డిఇఓను ఆదేశించారు. అదేవిధంగా ఆధార్ అప్డేట్ చేసుకోవాలని కోరారు. కిట్ల పంపిణీలో, ఆధార్ అప్ డేషన్ లో ఎంపిడిఓలు సచివాలయాల సిబ్బందికి తగు సూచనలు జారీ చేయాలనీ ఆదేశించారు..

జిల్లా విద్యా శాఖాధికారి డా. పి రమేష్ మాట్లాడుతూ జిల్లాలో 2,716 పాటశాలల్లో 1,58,989 మంది విద్యార్థులు ఉన్నారని, 1,58,914 కిట్లు వచ్చాయని, ఎవరికి ఇబ్బంది లేకుండా అందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు. ఐదవ తేదీ నుండి 30 వ తేదీ వరకు ప్రతి పాఠశాలలో రోజుకు 25 మందికి చొప్పున పంపిణీ జరుగుతుందని, ఏ రోజుకు ఆ రోజు అప్డేట్ చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపిపి రత్న కుమారి, ఎంఇఓ సరస్వతి, ప్రధానోపాధ్యాయులు జివిని ప్రసాద్, కృష్ణమూర్తి, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధి ఎం శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులు వేగవంతం చేయాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జగనన్న భూ హక్కు, భూ రక్షా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపడుతున్న రీ సర్వే వేగవంతం చేసి పూర్తి చేయాలని కాకినాడ జిల్లా కలెక్టరు డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరు కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో కలిసి సర్వే పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో జరుగుతున్న సర్వే పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాకినాడ డివిజన్ కి సంబంధించి డ్రోన్ సర్వే పనులు జూలై నెల చివరి నాటికి, పెద్దాపురం డివిజన్ కి సంబంధించి అక్టోబర్ నెల చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రీ సర్వే నిర్వహణలో సరిహద్దులు గుర్తింపులో ఎటువంటి గందరగోళానికి చోటివ్వకుండా స్పష్టంగా రీ సర్వే పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో సర్వే ఎడీ బి.లక్ష్మీనారాయణ, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు బీవీ.రమణ, జే.సీతారామరావు, పెద్దాపురం డీఐఓఎస్ ఎం.జ్యోషిల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముంబైలో దంచికొడుతున్న వర్షాలు

దేశ ఆర్థిక రాజధాని ముంబైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విపరీతంగా కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం అస్వవ్యస్తంగా మారింది. ముంబై లోని రైల్వే ట్రాక్ లపై కూడా భారీ వర్షాల కారణంగా నీరు చేరుతున్న పరిస్థితి కనిపిస్తుంది.

ముంబై లో భారీ వర్షాలు.. లోతట్టు ప్రాంతాలు జలమయం ఇప్పటికే పలు లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవడంతో కొన్ని రూట్లలో బస్సులను దారి మళ్లించారు అధికారులు. వాహన చోదకులు భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . గత రాత్రి మరియు ఈ రోజు తెల్లవారుజామున ముంబై మరియు దాని శివారు ప్రాంతాలలో కురిసిన భారీ వర్షం తో చాలా ప్రాంతాలలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సియోన్ రోడ్లు నీటిలో నిండిపోయాయి. అంధేరీలో కూడా ప్రజలు మోకాళ్ల లోతు నీళ్ళలో నుండి వెళ్ళవలసిన పరిస్థితి కనిపిస్తుంది. నవీ ముంబైలో కురుస్తున్న భారీ వర్షాల మధ్య ఖండేశ్వర్ రైల్వే స్టేషన్‌లోకి నీరు చేరింది.

ముంబై పశ్చిమ శివారు ప్రాంతంలో 116.73 మిమీ వర్షపాతం నమోదు ముంబైకి లైఫ్ లైన్ గా పరిగణించబడే లోకల్ రైలు సర్వీసులు సెంట్రల్ రైల్వే మరియు వెస్ట్రన్ రైల్వే రూట్లలో సాధారణంగా నడుస్తున్నాయని అధికారులు తెలిపారు. వర్షాల పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మంగళవారం ఉదయం 8 గంటలకు ముగిసిన 24 గంటల వ్యవధిలో నగరంలో సగటున 95.81 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అదే సమయంలో తూర్పు శివారు ప్రాంతంలో 115.09 మిమీ వర్షపాతం నమోదు కాగా, పస్చిమ శివారు ప్రాంతంలో 116.73 మిమీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.

ముంబై లో ఆరెంజ్ అలెర్ట్ .. ఐఎండీ హెచ్చరిక భారత వాతావరణ విభాగం ముంబై మరియు దాని శివారు ప్రాంతాలలో "మోస్తరు నుండి భారీ వర్షాలు" కురుస్తాయని రాబోయే కొద్ది రోజుల పాటు వివిధ ప్రదేశాలలో "చాలా భారీ నుండి అత్యంత భారీ" వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) బృందాలను నగరంలో మోహరించినట్లు అధికారులు తెలిపారు. ముంబైలో మరికొన్ని రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది.

భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం ఏకనాథ్ షిండే ఆదేశాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన ఏక్‌నాథ్ షిండే భారీ వర్షాల నేపథ్యంలో ముంబైతోపాటు పొరుగు జిల్లాల్లోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, సీఎం ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనుకుమార్ శ్రీవాస్తవతో వరద పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు, అలాగే అన్ని సంబంధిత జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు ప్రజలకు బాసటగా నిలవాలని, ముందు పరిస్థితులను నియంత్రించాలని సీఎం ఏకనాథ్ షిండే ఆదేశించారు" అని ముఖ్యమంత్రి కార్యాలయం ట్వీట్ చేసింది.

గొల్ల వీధిలో చెత్తను తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 84 వ వార్డులో గొల్ల వీధి రామాలయం పక్కన బహిరంగ ప్రదేశంలో ప్రజలు చెత్తాచెదారాలు వేయడం వలన ఆ ప్రాంతం దుర్గంధపూరితంగా తయారవడంతో స్థానికుల ఫిర్యాదుల మేరకు మంగళవారం వార్డ్ కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి నీలబాబు జీవీఎంసీ అధికారులతో మాట్లాడి జెసిబి తో అక్కడున్న వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయించారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు బోడి వెంకట్రావు కుప్పిలి జగన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశములు యందలి నాడులను దృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా బలాలిందుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జబ్బుపడగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

వామనావతారంలో శ్రీ జగన్నాథుడు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గూడ్స్ షెడ్ వద్ద ఉన్న ఇంద్ర ద్యుమ్న మందిరంలో కొలువై ఉన్న శ్రీ సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామి వారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ జగన్నాథుడు వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి వారికి సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు వామనావతారం అవతారం స్వామివారిని అలంకరణ స్వామివారిని దర్శించుకునేందుకుభక్తులు ఉదయం నుండి ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ ఈవో జివి రమాబాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్లును అందజేసిన కార్పొరేటర్ సునీత

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు పరిధి, శ్రీ కృష్ణ పురం పైనాపిల్ కాలనీ, ఎంపీపీ స్కూల్ లో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ చేసారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ పాల్గొన్నారు . అనంతరం ఆమె చేతులమీదుగా అందించారు .

ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిల్లలకు చదువు విషయంలో స్కూలు ప్రారంభం అయిన రోజున నాడే జగనన్న విద్యా కానుక పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ బూట్లు బ్యాగు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థుల చదువులకు ఆటంకం కాకుండా అమ్మ ఒడి జగనన్న విద్యా కానుక జగనన్న విద్యా దీవెన వసతి దీవెన పథకాలు అందిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పిల్లల తల్లిదండ్రులు .వైస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నడుపూరులో విద్యా కిట్లు పంపిణీ

గాజువాక, (విశాఖ సమాచారమ్): నడుపూరు ప్రైమరీ స్కూల్ అదేవిధంగా బాల చెరువు ప్రైవేట్ స్కూల్ ఈరోజు ప్రభుత్వం ఏదైతే పేద విద్యార్థుల కోసం బుక్స్ మరియు బాక్సు బెల్ట్ ప్రతి ఒక్కటి కూడా రెండు జతలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది ఈ కార్యక్రమం భాగంగా 76వ కార్పొరేట్ గంధం శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బుక్స్ మరియు బ్యాగ్స్ పంపిణీ జరిగింది గంధం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజు ప్రతి విద్యార్థి చదువుకోవడం చాలా ముఖ్యమని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ దగ్గరుండి ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని తెలుగు పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ప్రారంభించడం జరిగిందని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమం భాగంగా గ్రామ పెద్దలు మంత్రి శంకర్ నారాయణ తాటికొండ సుదర్శన్ రంప నారాయణమూర్తి పెదనాటుపూరు ప్రధానోపాధ్యాయులు వారు అదేవిధంగా బాల చెరువు ప్రధానోపాధ్యాయులు గారు స్కూల్ కమిటీ చైర్మన్ లు ఈ కార్యక్రమం పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ చేసిన ఉప ముఖ్యమంత్రి బూడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాడుగులలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారంనిర్వహించిన జగనన్న విద్యా కానుక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిబూడి ముత్యాల నాయుడు విద్యార్థిని విద్యార్థులకు బ్యాగ్లు , స్కూల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యార్థులు వారి తల్లదండ్రులు పాల్గొన్నారు.

జూలై నెలాఖరు వరకు హిందీ పరీక్షలకు గడువు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణ భారత హిందీ ప్రచార సభ చెన్నై వారు నిర్వహించు ప్రారంభిత పరీక్షలు అయిన హిందీ పరిచయ, ప్రాథమిక, మాధ్యమ, రాష్ట్ర భాష, ప్రవేశిక పీటికి ఎటువంటి అపరాధ రుసుము లేకుండా జూలై నెల ఆఖరి వరకు పరీక్ష ఫీజు కట్టుకోవచ్చని స్థానిక ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షులు కె. ఎస్. ఆర్.కృష్ణారావు ఓ ప్రకటనలో తెలిపారు. తదితర వివరాలకు 8985647419 సంప్రదించాలన్నారు.

రోడ్డుకు అడ్డంగా ప్రైవేట్ స్కూల్ బస్సులు

పరవాడ,(విశాఖ సమాచారమ్): సట్ స్టేషన్- వెన్నెలపాలెం రహదారి న్యూ కాలనీ వద్ద ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న ఓ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం. రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపి రోడ్డుపైనే వాహనాలు కడుగుతున్న సిబ్బంది. రాక పోకలకు ఇబ్బంది పడుతున్న వాహనచోదకులు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు నెం. SANDT-LCV-TRUCK-VSKP

పని పేరు: సీనియర్ సెక్షన్ ఇంజనీర్/సిగ్నల్/విశాఖపట్నం వారి పరిధిలోమైలంతో వాడకం కొరకు 3.5/4.0 టన్నుల పే లోడ్ LCV ట్రక్కు డ్రైవరు, డీజిల్ అయిలీ, బ్యాక్రెంట్స్ మొదలైన వాటితో పనిచేయడానికి 36 నెలలు కాలంలోకు అద్దెకు పరధరా చేయుట.

ప్రకటిత విలువ: ₹16,36,688.76, బయానా: ₹ 32,700/-, పని పూర్తి చేయు కాలం: 36 నెలలు.

టెండర్ ప్రారంభ తేదీ: 07.07.2022.

సరఫరా ముగింపు పని మొదలయ్యే సమయం: 21.07.2022 & 1500 గంటలకు

ఈ టెండరుకు మాన్యువల్ పద్ధతి అనుసరించాలని మరియు పైన లిస్టు మాన్యువల్ ఆఫర్ లందించాలి తిరస్కరించబడ్డాయి.

పై ఈ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఈ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in పోర్టల్ నందు లభ్యమవు.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు

PR-261/N/22-23

నగరంలో జ్యాయలరి సంస్థలు ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):నగరంలో ఉన్న జ్యాయలరి సంస్థలు నిషేదిత ప్లాస్టిక్ నిర్మూలనకు వారి పంతు సహకారం అందించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. మంగళవారం ఆయన ఆశిల్మెట్ట వద్ద ఉన్న జి.ఆర్.టి. జ్యాయలరి సంస్థలో ప్లాస్టిక్ నిషేధంపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా జి.ఆర్.టి. జ్యాయలరి సంస్థ ఏర్పాటు చేసిన నిషేదిత ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా వాడే వస్తువుల ప్రదర్శనను తిలకించారు. తదుపరి కమిషనర్ మాట్లాడుతూ జి.ఆర్.టి. జ్యాయలరి సంస్థ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేస్తున్నందుకు అభినందించారు. జి.ఆర్.టి. జ్యాయలరి షాప్ కు వచ్చే వినియోగదారులకు, పనిచేసే ఉద్యోగస్తులకు ప్లాస్టిక్ నిర్మూలనకు అవగాహన కల్పించే విధానం బాగుందని, అలాగే మిగిలిన చిన్న, పెద్ద జ్యాయలరి యాజమాన్యాలు నగరంలో నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వలన జరిగే అనర్థాలను ప్రతి వినియోగదారులకు తెలియజేయాలని అన్నారు. ప్లాస్టిక్ సమాజానికే పెనుముప్పుగా మారుతుందన్నారు. ప్రపంచ యుద్ధంలో ప్లాస్టిక్ అన్వేషణ జరిగిందని, అప్పుడు అది చాలా అవసరమైనదని అన్నారు. అప్పుడున్న అవసరం. ఇప్పుడు ప్లాస్టిక్ లేకపోతే మనం లేమేమో అని ఆలోచించే పరిస్థితికి వచ్చిందన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన సకల జీవులు అనారోగ్యంపాలు అవ్వడమే కాకుండా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. మన నగరంలో పౌరులందరూ తమ బాధ్యతగా ఈ ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని, పర్యావరణ హితమైన వస్తువులను వినియోగించాలని కమిషనర్ జి.ఆర్.టి. జ్యాయలరి సంస్థ యాజమాన్యానికి, ఉద్యోగస్తులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్. ఎస్. వర్మ, నాలుగవ జోనల్ కమిషనర్ చక్రవర్తి, జి.ఆర్.టి. జ్యాయలరి సంస్థ మేనేజర్ సురేష్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్వతంత్ర సమరయోధుడు ,మన్యం వీరుడు, విప్లవ జ్యోతి,మహనీయులుశ్రీ అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగాకృష్ణదేవ పేటలో

పార్లమెంటులో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

ఉన్న అల్లూరి సమాధివద్ద మాజీ మంత్రి చింతకాయల అయ్యాన్నపాత్రుడుతో కలిసి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ నివాళి లర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి పార్కులో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పార్లమెంటులో అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు గారు,రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా కార్యదర్శి పాలారపు త్రివాధ్, రాష్ట్ర మహిళా నాయకులు కొణతాల రత్నకుమారి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నబ్బవరపు గణేష్, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, నర్సీపట్నం జడ్పీటీసీ రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వంశీరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు విద్యా దీవెన కిట్టు పంపిణీ

గాజువాక, (విశాఖ సమాచారమ్): ప్రతి పేద విద్యానికే సంపూర్ణ విద్యార్థి అందించడమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని జీవీఎంసీ స్థాండింగ్ కమిటీ సభ్యులు జీవీఎంసీ 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు ప్రకారం ప్రతి విద్యార్థికి సంపూర్ణమైన నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు వరుసగా మూడోసారి విద్యా దీవెన పదకం ద్వారా పుస్తకాలు, బ్యాగ్, మూడు జతుల యూనిఫారాలు, షూ, రెండు జతల సాక్సులు వంటివి అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జీవీఎంసీ 74 వ వార్డు పరిధి సిద్ధేశ్వరంలో ఉన్న ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు విద్యదీవన పథకం ద్వారా అందజేసే కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొని ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్, షూస్, యూనిఫారాలు అందజేశారు. సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ అమలు చేసిన నవరత్నాలు పథకాలలో ఏ పథకం కూడా ఆగకుండా నేటికీ అమలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఏ పేద విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో అందరికీ అందుబాటులో విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, పైడి కుమారి, సుహాసిని, విద్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఏ ఎం ఎస్ (ఎ స్టీల్ మహిళా సమితి) ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు మధ్యాన్న భోజనానికి ఉపయోగపడే వంట పాత్రలు, ఇతర సామాగ్రి వంశీరెడ్డి చేతుల మీదగా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవికి అందజేశారు. కార్యక్రమానంతరం వంశీరెడ్డి విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.

పాడేరులో పీఓ రోణంకిచే విద్యా కిట్లు పంపిణీ

పాడేరు, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ పేర్కొన్నారు . మంగళవారం తలారిసింగ్ గిరిజన సంక్షేమ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రైవేటు పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దుతున్నారన్నారు . పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు , నోటుపుస్తకాలు , మూడు యూనిఫారం , బెల్టు , షై , బూట్లు పంపిణీ చేస్తున్నారన్నారు . విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలని , మేధావి వర్గం సక్రమంగా విధులు నిర్వహించి నాణ్యమైన విద్యను అంకత భావంతో బోధించాలన్నారు . మన బడి నాడు నేడులో 367 పాఠశాలలు అభివృద్ధి చేసామని , రెండవ దశలో 393 పాఠశాలలను అభివృద్ధి చేసి మౌలిక కల్పిస్తున్నామన్నారు . ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు . పాఠశాలలు ప్రారంభం నాటికే ప్రభుత్వం అన్ని సమకూరుస్తుందన్నారు . తను చిన్న తనంలో పాఠశాలలు ప్రారంభం సమయంలో పుస్తకాలు సమకూర్చుకోవడానికి చాల ఇబ్బందులు పడేవాళ్లమని చెప్పారు . సదుపాయాలు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్నప్పుడు సొంత నిధులతో , విద్యార్థుల తలిదండ్రుల సహకారంతో విద్యార్థులకు అన్ని సమకూర్చి అందించే వాడినని అన్నారు . గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో డిజిటల్ లైబ్రెరీలు , విద్యార్థులకు సోలార్ పథకాల ద్వారా వేడి నీళ్లు , వేసవి శిక్షణా శిబిరాలు , గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహిస్తున్నామని అన్నారు . రూ .35 లక్షల వ్యయంతో 60 మంది విద్యార్థులకు సివిల్స్ శిక్షణ అందిస్తున్నామని చెప్పారు . రూ .25 లక్షల వ్యయంతో 90 మంది గిరి పుత్రులకు ఐ ఐటి , నీట్ , జెఇ ఇ వంటి కోచింగ్ ఇవ్వడం జరుగుతోందన్నారు . దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటుందని కొనారి కమీషన్ చెప్పిందన్నారు.ఉపాధ్యాయులు సమాజానికి సేవ చేసి తీసుకున్న జీతానికి తగిన న్యాయం చేయాలన్నారు . విద్యార్థుల్లో క్రమ శిక్షణ లోపిస్తుందన్నారు . క్రమ శిక్షణ లేని విద్యార్థులు చదువు పృదగా ఉంటుందన్నారు . ఉపాధ్యాయులు విద్యార్థులను దండిస్తే తలిదండ్రులు తిరుగుబాటు చేస్తున్నారని అన్నారు . తలిదండ్రుల ఆలోచన విధానంలో మార్పురావాలన్నారు . విద్యార్థులను తలిదండ్రులు గమనిస్తు ఉండాలని అన్నారు . అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులకు అండగా ఉంటామని , నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని సున్నతంగా హెచ్చరించారు . తలారిసింగి ఆశ్రమ పాఠశాలను తలమానికంగా తీర్చి దిద్దామ్రు . దానికి ఐటిడి ఏ నుండి సహకరిస్తామన్నారు . ఇండోర్ స్టేడియంను అభివృద్ధి చేయాలని నిధులు విడుదల చేస్తామన్నారు . అనంతరం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లును పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కొండలరావు , ఎటిడబ్ల్యూ ఓ ఎల్ . రజని , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రీములి జాన్ ఉపాధ్యాయులు పలాసి కృష్ణారావు , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , విద్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు .

గాజువాక హైస్కూలులో జగనన్న విద్యా కానుక పంపిణీ

గాజువాక, (విశాఖ సమాచారమ్): పేద విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందించే విద్యా కానుకను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి,67 వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు లు అన్నారు.గాజువాక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఎంత కృషి చేస్తున్నప్పటికీ పిల్లల విషయంలో తల్లిదండ్రులు ఎక్కువగా శ్రద్ధ కనబర్చాలని అన్నారు.చదువుతో పాటు అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించాలని ఆ దిశగా ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో హెచ్ ఎమ్ అరుణ్ కుమార్,స్కూల్ కమిటీ చైర్మన్ లక్ష్మీబాయి,వైస్ చైర్మన్ అంగిరెడ్డి సురేష్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు k.భీమ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఉచిత మెడికల్ కాంప్ జరిగింది సూమారు వంద మందికి బి.పి,సుగర్, లెవెల్ గలవారికి మందులు గ్రామీణ ఆర్.యమ్. యపి.ల అసోసియేషన్ అధ్యక్షుడు అదారి శ్రీ నివాసరావు, కార్యదర్శి అలంక రాజు పర్యవేక్షణలో సరఫరాచేసారు .ప్రభుత్వ రాయితిలు పుర్తిగా పయోపృద్దులు కు అందజేయ్యాలని సీనియర్ సిటిజన్స్ దృష్టి లో పెట్టుకొని నిర్లాంతి మందిరంను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానం చేసారు ఈసందర్భంగా జిల్లా కార్యవర్గంను అధ్యక్షులు గా కాండ్రేగుల అప్పారావు (కెప్టెన్), కార్యదర్శి గా బీశెట్టి కృష్ణ అప్పారావు, ఉపాధ్యక్షుడు గా యమ్.యన్.యస్. అప్పారావు, జి సాంబమూర్తి, సహాయ కార్యదర్శి బోడేడ శేసు, కోశాధికారి బి.వి.రామ అప్పారావు ముఖ్యసలహాదారులుగా కాండ్రేగుల విశ్వేశ్వర రావు మరియు కార్యవర్గ సభ్యులు ను ఎన్నుకున్నారు.ఇందు శరగడం నూకరాజు, బుద్ద మహాలక్ష్మి నాయుడు,కోణతాల త్రివాధరావు, బుద్ద జగన్నాథ్ రావు,విల్లూరి రెడ్డమ్మ నాయుడు కర్రిజగ్గప్పారావు చదరం కోదేశ్వరరావు వగైరాలు పాల్గొన్నారు.

జిల్లాలో 1007 పాఠశాలల్లోని 1,53,706 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ

పాడేరు/కొవ్వూరు పంగిడి, (విశాఖ సమాచారమ్): ఏ లక్ష్యం సాధించాన్నా విద్య, విజ్ఞానం ఉండాలని రాష్ట్ర హోం మంత్రి డా. తానేటి వనిత పేర్కొన్నారు.

మంగళవారం కొవ్వూరు మండలం పంగిడి జిల్లా పరిషత్తు హైస్కూల్ జగనన్న విద్యా కానుక జిల్లా స్థాయి కార్యక్రమం లో మంత్రి తానేటి వనిత , జిల్లా కలెక్టర్ మాధవీలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఒక మేనమామగా ఆలోచించి , తల్లిదండ్రులు తీసుకోవలసిన బాధ్యతను తీసుకుని మన పిల్లలకు మంచి చదువును చెప్పించడం జరుగుతోందన్నారు. ప్రవేటు, కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈరోజు నేను, కలెక్టర్ ఈ స్థాయి లో ఉన్నామంటే అందుకు విద్యే కారణం అన్నారు. మంచి చదువు అందించడం కోసం పిల్లలకు పుస్తకాలు, స్కూల్ కిట్స్ అందించడం జరిగిందన్నారు. గతంలో లేని విధంగా నేడు మన ప్రభుత్వం స్కూల్స్ లో చదివే పిల్లలకు చక్కని స్కూల్ డ్రెస్ , బూట్స్ , సాక్స్, స్కూల్ బ్యాగ్ కూడా ఇవ్వడం లో ఎంతో భాద్యతగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సొంత మేనమామలా ఆలోచించడం జరిగిందని మంత్రి తానేటి వనిత తెలిపారు. పిల్లలు కూడా ఆలోచన చెయ్యాలి ఈరోజు మీరు అందుకుంటున్న అవకాశాలు గతంలో ఉండేవి కావన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. విద్య యొక్క ప్రాముఖ్యత తెలిసిన వ్యక్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో లక్షల కుటుంబాల్లో విద్యాదీపం వెలిగించారన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంతోపాటు డ్రాప్ అవుట్స్ లేకుండా లక్ష్యం తో ఒకటి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ అందించడంతో పేద వర్గాలకు చెందిన అనేకమంది నేడు లక్ష్యాలను సాధించి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. అయన వారసుడిగా జగనన్న మరో నాలుగడుగులు ముందుకు వేసి అమ్మ ఒడి ఆ పై చదువులకు విద్యాదీవెన,వసతి దీవన అందిస్తున్నారన్నారు.తల్లితండ్రులు తమ పిల్లలు పట్ల బాధ్యతలను తీసుకొని వారిని చదివిస్తూ ప్రోత్సహించాలన్నారు.

జిల్లా కలెక్టర్ డా కే.మాధవీ లత మాట్లాడుతూ చదువే భావితరాలకు అందించే ఆస్తి అని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులతో విద్య పట్ల పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేయిస్తున్నారన్నారు. తల్లి తండ్రులు విద్య విషయంలో పిల్లలు మధ్య వత్యాసం చూపవద్దన్నారు. పిల్లల్లో చిన్నతనం నుంచే ఉన్నత విలువలు, లక్ష్యాలు దిశగా ప్రోత్సాహం ఇవ్వగలిగితే తప్పకుండా విజయం సాధించ గలుగుతారన్నారు.

గ్రూప్ పరీక్షల్లో ఎందుకు ఐ ఎ ఎస్ కావాలనే ప్రశ్న అడుగుతారు, అందరూ చెప్పే సమాధానం విద్య, వైద్య కు ప్రాధాన్యత ఇస్తామనే సమాధానం చెప్పటం జరుగుతుంది. అయితే సర్వీస్ లోకి వొచ్చుకా ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు పనిచేయాల్సి ఉంది. అయితే ఈ ప్రభుత్వం విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం ఒక మంచి పరిమాణం అన్నారు. జిల్లాలో విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు కింద సెకండ్ పేజ్ లో 564 సంబంధించి రూ.162 కోట్లు నిధులు ఖర్చు చెయ్యడం ద్వారా విద్యకు విద్యకు ఎంత ప్రాధాన్యతనిస్తుందో తెలుస్తుందన్నారు. పాఠశాలల ఆధునీకరణ పనుల్లో నాణ్యత బాగుండాలనే లక్ష్యంతో పేరెంట్స్ కమిటీని ప్రభుత్వ ఏర్పాటు చేసిందన్నారు. పాఠశాల ఆధునీకరణ పనులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుగానే ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. పాఠశాలలు ప్రారంభం రోజు నుంచే విద్యార్థులకు విద్యా కానుక కిట్స్ అందించడం శుభ పరిణామం అన్నారు.

పిల్లలలోని ఆసక్తిని తెలుసుకుని వారు డాక్టర్ అవుతాను, కలెక్టర్ అవుతాను, పోలీస్ అవుతాను అనే వారి ఆశయ సాధనకు తగిన ప్రోత్సహం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. క్రమశిక్షణ, లక్ష్యం ఉంటే ఏదైనా సాధ్యమే అన్నారు. 99 శాతం కృషి, పట్టుదల ఉంటే విజయం సాధించ గలుగుతార న్నారు. అయితే అదృష్టం మాత్రం ఒక్క శాతం ఉంటుంది అని పేర్కొన్నారు.

సభకు అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ గోశాల నాగార్జున మాట్లాడుతూ, పేద, నిరుపేద కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్యను అందించడం కోసం జగనన్న నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

జిల్లాలోని 1007 స్కూల్స్ లో జగనన్న విద్యా కానుక కిట్స్ అందించడం జరుగుతుందని జిల్లా విద్యా డికాం ఎన్.అబ్రహం తెలిపారు. మొత్తం 1,53,706 మంది విద్యార్థులకు కిట్స్ ఇస్తుండగా, బాలికలు 76234మంది, బాలురు 77472 మంది కిట్స్ అందుకోనున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాలలో రు.276.60 లక్షల తో నిర్మించనున్నఆదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమం లో సర్పంచ్, గోశాల నాగార్జున, డి. ఈ ఓ, ఎస్. అబ్రహం, కొవ్వూరు ఆర్. డి. ఓ, ఎస్. మల్లిబాబు, యం. పి. పి., కాకర్ల సత్యనారాయణ, వైస్ యం. పి. పి. వీరమళ్ళ నారాయుడు, యం. పి. టి. సీ., కొనాల భవాని, యం.

ఈ. ఓ, జె. కెంపు రత్నం, ఎస్.ఈ.,ఆర్. డ బ్ల్యూ. ఎస్, డి. బాలశంకర రా వు, పిడి, ద్వామా పి. జగదాంబ, ఎ. డి., ఏపీ. ట్రాన్స్ కో, పి. అచ్యుతాచారి, ఆర్. డబ్ల్యూ. ఎస్, డి.ఈ, సిహెచ్. రమేష్, మండల తాహసీల్దారు బి. నాగరాజు నాయక్, తదితరులు విద్యార్థులు, తల్లితండ్రులు, స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక నిరుపేద విద్యార్థులకు బాసట

నరసన్నపేట : రాష్ట్రంలో పరుసగా మూడో ఏడాది జగనన్న విద్యాకానుక కింద కిట్ల పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఉపముఖ్యమంత్రి నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. మంగళవారం నరసన్నపేట మండలంలోని లుకలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ ప్రతేక్ష కిట్లు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఈ ఏడాది ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కోట్లు ఖర్చు చేయడం జరిగింది అని వివరించారు. ఇందులో భాగంగా .. బోధనా కార్యక్రమాలకు ఇబ్బంది కలగకుండా ఈ నెల 5 నుంచి నెలాఖరు వరకు విద్యాకానుక కిట్లను విద్యార్థులకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అనేక కోట్ల రూపాయల ఖర్చుతో సీఎం వైస్ జగన్ చేతుల మీదుగా లాంఛనంగా కర్నూలు జిల్లా ఆదోనిలో జగనన్న ప్రారంభించారని వివరించారు. ప్రతీ విద్యార్థికి దాదాపు రూ. 2,000 విలువైన జగనన్న విద్యా కానుక ద్వారా అందిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో ఇవాళ్టి నుంచి పాఠశాలలు పున:ప్రారంభమవుతున్న తరుణంలో విద్యార్థుల కోసం జగనన్న విద్యాకానుక కిట్లను పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో పంపిణీ చేస్తున్నామని వివరించారు. విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టిందని, మన బడి, నాడు నేడు కింద రూ. వేల కోట్లతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్న సంగతి తెలిసిందేనని అన్నారు. జగనన్న విద్యాకానుక కింద విద్యార్థుల చదువులకు అవసరమయ్యే వస్తువులను కిట్ల రూపంలో అందిస్తున్నామని అంతేకాకుండా జగనన్న "గోరుముద్ద" ద్వారా రుచికరమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సమకూరు ఇస్తున్నామని అన్నారు. ఈ ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు ఏటా పెరుగుతున్నాయని అందుకు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో విద్యార్థుల చేరికలు ప్రభుత్వ పాఠశాలలో భారీగా పెరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీధర్ జడ్పిటిసి సభ్యుడు చింతు అన్నపూర్ణ రామారావు నరసన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పోసన్నా దాలినాయుడు స్థానిక మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగన్నాథ రథోత్సవంలో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్ గూడ్స్ షెడ్ వద్దనున్న ఇంద్ర ద్యుమ్న మహల్ లో కొలివైయున్న స్వామివారిని మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు మాజీ శాసనమండలి సభ్యుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు దర్శించుకుని పూజలు ఆలయ ప్రధానఅర్చక స్వాములు బంకుపల్లి సత్యనారాయణ నాగ జగదీశ్వరరావు కండువా వేసి సత్కరించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి ప్రసాదం అందజేశా రు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డేద మురళి, కాంట్రేగుల సత్యనారాయణ ,ధనాల విష్ణు చౌదరి, విల్లూరి రమణ బాబు ,మల్ల గణేష్, సాలాపు నాయుడు ,దూలం ప్రసాద్, నునే సతీష్, బుద్ధ భువనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ సుమీత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 82 వ వార్డు నర్సింగరావుపేట (శ్రీరామ్ నగర్, ప్రాంతాల్లో గల ప్రజానీకానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సహకారంతో మంజూరైన జగనన్నఇళ్ల పట్టాలను మంగళవారం స్థానిక ఏ.ఎం.సీ కాలనీ వద్దగల 3,4 సచివాలయాలలో స్థానిక కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మందపాటి సునీత చేతుల మీదుగా సుమారు 480 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగాజోనల్ కమిషనర్ కె. కనకమాలక్ష్మి, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు యువజన విభాగ అధ్యక్షులు జాజుల రమేష్ పార్టీ నాయకులు.. మూనూరి శ్రీనివాసరావు, పలక సత్యనారాయణ, పలక వాసు, సింగంపల్లి నాగరాజు, కోన ఉమా, నల్లమల్ల ఈశ్వరరావు, కూంత్రపు సత్తిబాబు, సాలాపు రమణ, ఉతలపాక శివ, పేలూరు, కల్యాణ, చింతా రాంజి, సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

28 వార్డులో జోనల్ కమిషనర్ చక్రవర్తి పర్యటన

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): నెహ్రూ నగర్ కాలనీలో పలు వీధులలో జోన్ 4 జోనల్ కమిషనర్ చక్రవర్తి పర్యటించారు డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వంటి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు స్థానిక ప్రజలకు వివరించారు. మంచినీటి నిల్వలు ఏ విధంగా ఉంచుకోవాలి ఖాళీ ట్యాంకులు బైర్లు సీసాలు వాటిలో నీరు నిలవకుండా చూడాలని వీటిలో దోమలు గుడ్లు పెట్టి ప్రమాదకరమైన వ్యాధులకు గురిచేస్తాయని వాటిని శుభ్రం చేసుకుని ఎప్పుడూ పొడిగా ఉండే విధంగా చూడాలని స్థానిక ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మలేరియా సూపర్వైజర్ ప్రసన్నకుమార్ కిషోర్ మేర్రి అప్పలరాజు శ్రీనివాసరావు మరియు కాలనీవాసులు కిక్ బాక్సర్ రాంబో కనకరావు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ కోతల నుండే కాకుండా
విద్యుత్ ఛార్జీల నుంచి కూడా ఉపశమనం

- మీకు కావల్సిన విద్యుత్‌ను మీ ఇంటి వద్ద మీరే ఉత్పత్తి చేసుకోండి.
- సగం ఛార్జీలకే హాయిగా నిరంతరాయంగా విద్యుత్‌ను వినియోగించుకోండి.
- మీకు అందుబాటులో ఇప్పుడు అతి నాణ్యతా ప్రమాణాలతో కూడిన సౌర విద్యుత్ ఉత్పాదన పలకలు మేము ఏర్పాటు చేస్తాం.

ఎంఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ పవర్ ప్రైవేట్ లిమిటెడ్.

గణేష్ కోలని, శ్రీనివాస్ నగర్, విశాఖపట్నం. సెల్ : 93470 52341 (వాట్సప్) veera2k6@gmail.com

మీకు అందుబాటులోకి తీసుకువస్తున్న వారు
విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక, విశాఖపట్నం.
సెల్ : 93939 49345 మరియు 82475 26179

ప్రకృతిలో అన్నింటికన్నా విలువైనది సూర్యకాంతి. ఆరోగ్య ప్రదాత సూర్యభగవానుడు మానవాళికి సూర్యకాంతి ద్వారా విటమిన్ డి ప్రసాదిస్తున్నాడు. ఆరోగ్యంతో బాటు మన ఇంటిలో నిత్యం వెలుతురు అవసరం. మీ యొక్క విద్యుత్ పరికరాలు ఆటంకం లేకుండా నిరంతరాయంగా పనిచేయడానికి ప్రభుత్వం మీద ఆధారపడకుండా సౌరశక్తిని ఉపయోగించి మీ ఇంటి వద్ద మీరే విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం మీకు నేరుగా ఇచ్చే సబ్సిడీని కూడా వినియోగించుకోవచ్చు. వాణిజ్య అవసరాలకు ప్రభుత్వం వసూలు చేస్తున్న ఛార్జీలలో సగం ధరకే మీకు మీ విద్యుత్ లభిస్తుంది.

విద్యుత్ ప్రాజెక్టులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుభవం, నైపుణ్యం కలిగి ఉండడమే కాకుండా అనేక ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహించిన ఎంఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థతో విశాఖ సమాచారమ్ మార్కెటింగ్ ఒప్పందం చేసుకుంది. గ్రామ గ్రామాన విశాఖ సమాచారమ్ ప్రతినిధులు మీకు అందుబాటులో ఉండి 25 ఏళ్ల మన్నిక గల ఈ సొంత సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తారు. బ్యాంకు రుణ సౌకర్యం కూడా కలదు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.